ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -288 పేజీలు - 8 వెల - 03/- సోమవారం 2 ఫిబ్రవరి 2026

# యువశక్తి బడ్జెట్

## 53.5 లక్షల కోట్లు





కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఆదివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. యువశక్తిని చోదకశక్తిగా చేసుకుని, పేదలు, అణగారిన వర్గాల ప్రగతి లక్ష్యంగా ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు ఆమె తెలిపారు. మొత్తం రూ.53.5 లక్షల కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన ఈ బడ్జెట్‌లో స్థిరమైన ఆర్థిక వృద్ధి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' దార్శనికతతో అందరికీ సమాన అవకాశాలు కల్పించడం అనే మూడు ప్రధాన కర్తవ్యాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

**మూలధన వ్యయాన్ని రూ.12.2 లక్షల కోట్లకు పెంచిన కేంద్ర ప్రభుత్వం**

**బయోఫార్మా, ఎంఎస్ఎంఈ రంగాలకు చెరో రూ.10,000 కోట్ల నిధులు**

**వ్యక్తిగత అవసరాల దిగుమతులపై కస్టమ్స్ సుంకం 10 శాతానికి తగ్గింపు**

**ఏప్రిల్ 2026 నుంచి అమల్లోకి రానున్న కొత్త ఆదాయపు పన్ను చట్టం**

- 'కష్టమ్స్' తగ్గింపు.. ఎగుమతులు పెంచే వ్యూహాలు
- దేశంలో మరిన్ని మెగా టెక్స్‌టైల్ పార్కులు
- రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్లు.. ఏపీకి ఒకటి
- 2047 వరకూ డేటా సెంటర్లకు ట్యాక్స్ హాలిడే
- మూలధన వ్యయం లక్ష కోట్లు పెంపు
- నిర్మాణ, తయారీ రంగాలకు మరింత ప్రోత్సాహం
- సెమీ కండక్టర్ పరిశ్రమకు 40 వేల కోట్లు
- 2 లక్షల కోట్ల మేర తగ్గిన పన్ను వసూళ్లు
- పలు పథకాలకు కేటాయింపుల్లో కోతలు
- 9వసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మల

2లో.



# ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేత అల్కరాజ్...



**చారిత్రక కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తి**

**ఫైనల్‌లో నొవాక్ జకోవిచ్‌ను ఓడించి చారిత్రక విజయం**

**అత్యంత పిన్న వయసులో కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తి చేసిన ఆటగాడిగా రికార్డు**

**మెల్‌బోర్న్ ఫైనల్స్‌లో జొకోవిచ్‌కు ఇదే తొలి ఓటమి**

**, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):'**
టెన్నిస్ ప్రపంచంలో స్పెయిన్ యువ సంచలనం కార్లోస్ అల్కరాజ్ చారిత్రక విజయాన్ని అందుకున్నాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో నొవాక్ జకోవిచ్‌ను ఓడించి తన తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఈ విజయంతో, ఓపెన్ శకంలో అత్యంత పిన్న వయసులో కెరీర్ గ్రాండ్‌స్లామ్ (నాలుగు మేజర్ టైటిళ్లు) పూర్తి చేసిన ఆటగాడిగా అల్కరాజ్ అరుదైన రికార్డు సృష్టించాడు. మిగతా 3లో.




# చంద్రబాబుకు ఈడీ క్లీన్‌చిట్!

**స్కిల్ కేసులో ఆయన ప్రమేయంపై ఆధారాల్లేవు**

**ఆయన పాత్ర లేదు.. నిందితుడిగా చేర్చలేం: ఈడీ**

**చార్జిషీటును పరిగణనలోకి తీసుకున్న కోర్టు**

**ఈ కేసులో గత నెలలోనే ఆయనకు సీఐడీ క్లీన్‌చిట్**

**నాడు నానా గగ్గోలు పెట్టిన జగన్ అండ్ కో**

**నేడు ఈడీ తేల్చేయడంతో మూతబడిన నోళ్లు**

అమరావతి, **, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):'**
స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్లీన్ చిట్ ఇచ్చింది. ఈ కేసులో కొందరు నిందితులు ప్రభుత్వ నిధులు మళ్లించినట్లు గుర్తించామని.. కానీ చంద్రబాబు పాత్ర మాత్రం లేదని పేర్కొంది. అందువల్ల ఆయన్ను ఈ కేసులో నిందితుడిగా చేర్చలేమని తెలిపింది. గత నెల 28న విశాఖపట్నంలోని ప్రత్యేక పీఎంఎల్‌ఏ (మనీలాండరింగ్ నిరోధక చట్టం) మిగతా 3లో.

# అంబటి కి 14 రోజుల రిమాండ్

**అంబటి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్**

**న్యాయాధికారి ఉత్తర్వులతో అంబటిని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలింపు**



**అమరావతి, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):'**
వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు గుంటూరు మొబైల్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో పోలీసులు శనివారం రాత్రి ఆయనను అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. విషయంలోకి వెళితే.. గుంటూరు అమరావతి రోడ్డులోని గోరంట్ల వద్ద శుక్రవారం తిరుమల మిగతా 3లో.

# మీ జంగిల్ రాజ్ భూస్థాపితం కాకతప్పదు

**అంబటి, జోగి ఇళ్లకు నిప్పు పెట్టి భయాన్ని కలిగించానని అనుకోవడం మీ భ్రమే**

**ఆ వేడి మీ సర్కారును దహించక మానదు - వైఎస్ జగన్**



**అమరావతి, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):'**
ప్రజాస్వామ్యంలో హింసా జ్వాలలను రేపే చేయి కాలక తప్పదు. అరాచక, ఆటవిక పాలన అంతం కాకతప్పదు. మీరు సృష్టించిన 'జంగిల్ రాజ్' భూస్థాపితం కాకతప్పదు. చరిత్ర చెప్పే సత్యం ఇది' అని సీఎం చంద్రబాబును ఉద్దేశించి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ జగన్ శాపనార్థాలు పెట్టారు. మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై టీడీపీ శ్రేణుల దాడి, ఇంటిని దహనం చేసిన నేపథ్యంలో జగన్ ఆదివారం ఆయన్ను మిగతా 3లో.

# రవిచంద్రకు బాధ్యతలు

**టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌పై బదిలీ వేటు**

**సీఎం ముఖ్య కార్యదర్శి రవిచంద్రకు అదనపు బాధ్యతలు**

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**



**అమరావతి, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):'**
తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యనిర్వహణాధికారి (ఈవో) అనిల్ కుమార్ సింఘాల్ బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు (ఫిబ్రవరి 1న) ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా మిగతా 3లో.

# పనిచేసే వారికి పట్టం..

**మారకుంటే నమస్కారం.. కుప్పం నుంచి చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్!**


**కుప్పంలో కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం**

**నిజంగా కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని భరోసా**

**పనితీరు బాగోకపోతే నిర్మొహమాటంగా పక్కన పెడతానని హెచ్చరిక**

**కుప్పం మోడల్‌నే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామన్న ముఖ్యమంత్రి**

**ఒకే సీజన్‌లో కుప్పానికి హంద్రీ-నీవా జలాలు తెచ్చామని వెల్లడి**



3లో.

# మీ ఆదేశాలతోనే ట్యాపింగ్ జరిగిందా?

**నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్‌ను నాలుగున్నర గంటలపాటు విచారించిన సిట్**

**ప్రశ్నలు సంధించిన ఆరుగురు అధికారులు**

**సిట్ సేకరించిన ఆధారాలతో ప్రశ్నలు.. ఎదురు ప్రశ్నించిన కేసీఆర్**

**విచారణ సమయంలో ఇంటిబయట ఉద్రిక్తత, కార్యకర్తల నిరసనలు**



హైదరాబాద్ **, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):'**
రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును సిట్ అధికారులు విచారించారు. ఆదివారం హైదరాబాద్‌లోని నందినగర్‌లో తన సొంత మిగతా 3లో.



# యువశక్తి బడ్జెట్

జాతీయ, అంతర్జాతీయ సవాళ్లకు దీటుగా బడ్జెట్‌లో 'స్వదేశీ మంత్రం' పఠించారు! సుంకాలకు జంకేది లేదంటూ ఆత్మ నిర్భర అస్త్రానికి పదును పెట్టారు! ట్రంప్ సుంకాలతో దెబ్బతిన్న రంగాలకు 'కస్టమ్స్' తగ్గించారు! నిర్మాణ, తయారీ రంగాలకు మరింత 'బూస్ట్' ఇచ్చారు! గ్లోబల్ మార్కెట్లతో కలిసిమెలిసి సాగాలని.. ఎగుమతులను మరింతగా విస్తరించాలని సంకల్పించారు! జెన్‌జీకి జైకొట్టారు! ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేందుకు సంకల్పం చెప్పుకొన్నారు! వ్యక్తిగత ఆదాయ పన్ను విషయంలో మాత్రం ఎటువంటి మార్పులూ చేయలేదు. ఉద్యోగులకు ఎటువంటి ఊరట కల్పించలేదు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.53.47 లక్షల కోట్ల బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఇందులో మూలధన వ్యయానికే రూ.12.21 లక్షల కోట్లను కేటాయించారు. గత ఏడాదితో పోలిస్తే 8 శాతం అంటే.. దాదాపు లక్ష కోట్లను పెంచారు! భారత్ సహా ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య చిప్‌ల కొరత! దాని పరిష్కారానికి గతంలో ఏర్పాటు చేసిన ఇండియా సెమీకండక్టర్ మిషన్‌ను విస్తరించారు. రూ.22,919 కోట్లతో గత ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభించిన ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ స్కీమ్‌కు కేటాయింపులను రూ.40 వేల కోట్లకు పెంచారు. అంతేనా, ఇప్పుడు ప్రపంచమంతా రేర్ ఎర్త్ మినరల్స్ చుట్టూ తిరుగుతోంది. అందుకే, గత ఏడాది నవంబరులో ప్రారంభించిన రేర్ ఎర్త్ పర్మినెంట్ మాగ్నెట్స్ స్కీముకు కొనసాగింపుగా రేర్ ఎర్త్ కారిడార్స్ ఏర్పాటు చేయనున్నారు.ఆ ఖనిజాలు అధికంగా ఉన్న ఒడిసా, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చేయూత ఇవ్వనున్నారు. ఎగుమతి చేసే సముద్ర ఉత్పత్తుల ప్రాసెసింగ్‌కు ఉపయోగించే నిర్దిష్ట ముడి సరుకులపై సుంకం లేని దిగుమతుల పరిమితిని ఒకటి నుంచి మూడు శాతానికి పెంచారు. లెదర్, జౌళి ఉత్పత్తులు, సింథటిక్ ఫుట్‌వేర్ ఉత్పత్తుల ఎగుమతుల గడువును ఆరు నెలల నుంచి ఏడాదికి పెంచారు. కొన్ని రకాల రసాయనాల కోసం పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తోంది. అందుకే, మూడు కెమికల్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే, కంటెయినర్ల తయారీకి ఇప్పుడు డిమాండ్ పెరిగింది. అందుకే, రాబోయే ఐదేళ్లలో ఇందుకు రూ.10 వేల కోట్లను ఖర్చు చేయాలని సంకల్పించారు. బయో ఫార్మా మాన్యుఫాక్చరింగ్ హబ్ ఏర్పాటుకు రూ.10 వేల కోట్లను కేటాయించారు. ట్రంప్ సుంకాలతో దెబ్బతిన్న టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి సమ్మిళిత, సమగ్ర వ్యూహాన్ని రచించారు. మరిన్ని మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. 'స్వదేశీ'కి మూడంచెల వ్యూహాన్ని సిద్ధం చేశారు. మొదటి దశలో.. ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తున్న రక్షణ, ఇంధన, ఆరోగ్య రంగాల్లో స్వయంసమృద్ధిపై వెంటనే దృష్టి పెట్టనున్నారు. ఐదు మెడికల్ హబ్‌లు, మూడు ఆయుర్వేద సంస్థలను ఏర్పాటు చేస్తారు. రెండో దశలో.. ఇతర దేశాలతో పోటీ పడేలా సెమీ కండక్టర్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ ఎగుమతులకు పెద్దపీట వేయనున్నారు. మూడో దశలో.. దేశీయంగా సరసమైన ధరకు దొరకని ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటారు. వెరసి, ఒక్క మౌలిక సదుపాయాల రంగాని (ఇన్ఫ్రా)కే దాదాపు రూ.12 లక్షల కోట్లను ఖర్చు చేయనున్నారు. కాగా.. ఈసారి బడ్జెట్లో తెలుగు రాష్ట్రాలకు కాస్త ఊరట దక్కింది. దేశవ్యాప్తంగా ప్రకటించిన ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లలో మూడు హైదరాబాద్ నుంచే ప్రారంభం కానున్నాయి. వీటిలో రెండు ఏపీతోనూ అనుసంధానం అవుతాయి.

ఏపీలో రేర్ ఎర్త్ మినరల్ కారిడార్ ఏర్పాటు చేస్తారు. ఇక, హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్‌గా మారిన సంగతి తెలిసిందే. విశాఖలోనూ భారీ డేటా సెంటర్లు వస్తున్నాయి. వీటిని మరింత ప్రోత్సహించేలా విదేశీ కంపెనీలకు 2047 వరకూ ట్యాక్స్ హాలీడే ప్రకటించారు. జిల్లాకు ఒకటి చొప్పున బాలికల వసతి గృహాలూ ఏర్పాటు కానున్నాయి. అన్నదాతకు బడ్జెట్లో పెద్దగా తాయిలాలు లేవు. కానీ, కొబ్బరి రైతులకు కోకోనట్ ప్రమోషన్ స్కీమ్ ప్రకటించారు. జీడిపప్పు, కోకో, చందనం ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధికి ప్రణాళికలు రచించారు. మహిళలకు సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల తరహాలో సెల్ఫ్ హెల్ప్ మార్టులు మినహా పథకాలు ప్రకటించలేదు. ఎంఎస్ఎంఈలకు రూ.10 వేల కోట్లతో ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్‌ను; రూ.2000 కోట్లతో సెల్ఫ్ రిలయంట్ ఇండియా ఫండ్‌ను ఏర్పాటు చేయనున్నారు. చివరిగా.. బడ్జెట్‌పై స్టాక్ మార్కెట్ పెదవి విరిచింది. ప్రారంభంలో పాజిటివ్‌గా కదలాడిన మార్కెట్ ఒక సందర్భంలో కుప్పకూలింది. సెన్సెక్స్ ఏకంగా 2400 పాయింట్లు పడిపోయింది. ఇందుకు కారణం.. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్‌ను నిరుత్సాహపరచడానికి సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్టీటీ)ను ఫ్యూచర్స్‌లో 0.02 శాతం నుంచి 0.05 శాతానికి; ఆప్షన్స్‌లో 0.01 శాతం నుంచి 0.15 శాతానికి పెంచడమే.

ఏటా బడ్జెట్ వేళ.. చేనేత కళావైభవాన్ని చాటిచెప్పేలా నిర్మలా సీతారామన్ ధరించే చీరలు అందరి దృష్టిని ఆకర్షిస్తాయి. చేనేత కళపై తనకున్న మక్కువ చూపుతూ.. ఈ ఏడాది బడ్జెట్ ప్రసంగం కోసం సొంత రాష్ట్రమైన తమిళనాడుకు చెందిన కాంజీవరం చీరను ఎంచుకున్నారు. బంగారు రంగు జరీ అంచుతో ఉన్న ముదురు ఎరుపు(మెజెంటా) రంగు చీరను ఆమె పసుపు రంగు బ్లౌజ్‌తో జత చేశారు. త్వరలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్రానికి చెందిన చీరను ధరించడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది.

85నిమిషాల పాటు సాగిన బడ్జెట్ ప్రసంగం

వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి రికార్డు సృష్టించిన నిర్మల... ఈ ఏడాది తన ప్రసంగాన్ని 85 నిమిషాల్లో క్లుప్తంగా ముగించారు. ఆదివారం ఉదయం 11గంటలకు ప్రారంభమైన ప్రసంగం మధ్యాహ్నం 12:25నిమిషాలకు ముగిసింది. నిర్మలా సీతారామన్ గత ప్రసంగాల నిడివిని పరిశీలిస్తే.. చాలా వరకు ప్రసంగాలు 90 నుంచి 120 నిమిషాల మధ్యలో ముగిశాయి. 2020లో బడ్జెట్ ప్రసంగం.. ఆమె కెరీర్‌లోనే కాకుండా దేశ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన ప్రసంగంగా రికార్డు సృష్టించింది. అప్పట్లో ఆమె 2గంటల 40నిమిషాల పాటు మాట్లాడారు. 2024లో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌ను కేవలం 56నిమిషాల్లోనే ముగించారు. గతేడాది (2025) బడ్జెట్ ప్రసంగం 1గంట 14నిమిషాల పాటు, 2019లో ఆర్థికమంత్రిగా తొలి బడ్జెట్ ప్రసంగం 2 గంటల 17నిమిషాల పాటు కొనసాగింది.



## సంస్కరణలకు కొత్త శక్తి

కేంద్ర బడ్జెట్ చరిత్రాత్మకం.140 కోట్ల ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోంది. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునేందుకు మార్గదర్శనం చేస్తుంది. నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టడం ఓ రికార్డు. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు బడ్జెట్ ఊతమిస్తోంది. సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌కు ఇది కొత్త శక్తిని ఇస్తుంది.

**- ప్రధాని నరేంద్ర మోదీ**



## సంక్షోభాలపై పట్టింపేది?

దేశ వాస్తవ సంక్షోభాలను కేంద్ర బడ్జెట్ పట్టించుకోలేదు. యువతకు ఉద్యోగాల్లేవు. తయారీ రంగం పతనమైపోతోంది. రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నా పట్టించుకోలేదు. పెట్టుబడిదారులు తమ పెట్టుబడులు ఉపసంహరించుకుంటున్నారు. కుటుంబాల గృహ పొదుపు తగ్గిపోయింది. ప్రపంచదేశాల నుంచి ఎదురుదెబ్బలు తగులుతున్నా విస్మరించారు.

**- ప్రతిపక్ష నేత రాహుల్**

## ఇది ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్

### సీఎం చంద్రబాబు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 'ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. కుప్పంలో ఆయన కేంద్ర బడ్జెట్‌పై స్పందిస్తూ, ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, అభివృద్ధి ప్రణాళికలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.



## మహిళా సాధికారతకు 'షి' మార్టులు

దేశంలో మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా సెల్ఫ్‌హెల్ప్ ఆంత్రప్రెన్యూర్స్ (షి) మార్టులను ఏర్పాటు చేస్తాం. లఖ్‌పతి దీదీ పథకం విజయం స్ఫూర్తితో దీనిని చేపడుతున్నాం. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులతో వారితోనే రిటైల్ ఔట్‌లెట్లను ఏర్పాటు చేయిస్తాం. వారు ఇకపై వ్యాపారాల్లో నిర్ణయాత్మక శక్తిగా, భాగస్వాములుగా మారతారు.

## ఆహారం, ఎరువులు, ఇంధనంపై సబ్సిడీ 4.47 శాతం తగ్గింపు

ఆహారం, ఎరువులు, ఇంధనంపై 2026-27లో ప్రభుత్వ వార్షిక సబ్సిడీ వ్యయం రూ.4,10,495 కోట్లు (మైనసువీ 4.47)గా కేంద్ర బడ్జెట్‌లో అంచనా వేశారు. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ రంగాలపై సవరించిన సబ్సిడీ రూ.4,29,735 కోట్లు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఆహార సబ్సిడీని రూ.2,27,629 కోట్లుగా అంచనా వేశారు. 2025-26లో సవరించిన అంచనా రూ.2,28,154 కోట్ల కంటే ఇది తక్కువ. ఎరువుల సబ్సిడీపైనా గతేదాది (రూ.1,86,460 కోట్లు)తో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం (రూ.1,70,805 కోట్లు) తక్కువగానే అంచనా వేసింది. 2025-26లో పెట్రోలియం సబ్సిడీ రూ.15,121 కోట్లతో పోలిస్తే 2026-27 ఆర్థిక సంవత్సరంలో రూ.12,085 కోట్లకు తగ్గించింది.


## రక్షణకు అధిక నిధులు

పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్‌ల నుంచి ఎదురవుతున్న సవాళ్లతోపాటు, 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో దేశ రక్షణను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన కేంద్రం.. బడ్జెట్‌లో ఈసారి రక్షణ శాఖకు భారీగా రూ.7,84,678 కోట్లు కేటాయించింది. ఇది మన జీడీపీలో 2 శాతానికి సమానం. రక్షణ శాఖకు నిరుడు కేటాయించిన 6.81 లక్షల కోట్లతో పోలిస్తే ఈసారి కేటాయించిన మొత్తం 15శాతం ఎక్కువ. 2026-27లో కేంద్ర ప్రభుత్వం చేసే ఖర్చులుఖ 14.67 రక్షణ వ్యయమే. ఇతర శాఖలన్నింటి కంటే అత్యధికం ఇది. కాగా.. ఈసారి రక్షణ శాఖకు కేటాయించిన రూ.7.85లక్షల కోట్లలో రెవెన్యూ వ్యయం (సైనికుల జీతభత్యాలు, నిర్వహణ ఖర్చులు) రూ.3.65లక్షల కోట్లు కాగా.. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సైన్యం తక్షణ అవసరాల కోసం, యుద్ధ సన్నద్ధత కోసం మూలధన వ్యయాన్ని రూ.2.19లక్షల కోట్లుగా పేర్కొన్నారు. మూలధన వ్యయం అంటే అత్యంత అధునాతన ఆయుధాల కొనుగోలు, రక్షణ వ్యవస్థల ఆధునికీకరణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని నవీకరించడం వంటివాటికి చేసే ఖర్చు. గత ఏడాది రక్షణ బడ్జెట్‌లో మూలధన వ్యయానికి కేటాయించిన మొత్తం (రూ.1.8 లక్షల కోట్లు)తో పోలిస్తే ఇది ఏకంగా 24శాతం అధికం. ఇందులో రూ.63,733 కోట్లు ఎయిర్‌క్రాఫ్ట్‌లు, ఏరో ఇంజన్ల కోసం ఖర్చుచేయనున్నారు. రూ.25,023 కోట్లు నౌకల కోసం కేటాయించారు. రూ.2,19,306 కోట్లలో.. రూ.1.85 లక్షల కోట్లు కొత్త ఆయుధాల కొనుగోలుకు.. అందులోనూ రూ.1.39లక్షల కోట్లు 'భారత్‌లో తయారీ' విధానంలో భాగంగా భారతీయ కంపెనీల నుంచి(ప్రైవేటుతో సహా) కొనుగోలు చేయడానికి కేటాయించారు. అంటే.. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, మహీంద్ర డిఫెన్స్ సిస్టమ్, అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ తదితర దేశీయ పరిశ్రమల నుంచే 75శాతం కొనుగోళ్లు చేస్తారు. దేశీయ పరిశ్రమలకు ఆర్డర్లు పెరగడం వల్ల అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి దారి తీసి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

## అరుదైన ఖనిజాల కోసం కారిడార్లు

### ఒడిశా, ఏపీ, తమిళనాడు, కేరళల్లో ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: అరుదైన ఖనిజాల విషయంలో దిగుమతులపై ఆధారపడకుండా దేశీయంగా వాటిని ఉత్పత్తి చేసేందుకు కేంద్రం ప్రత్యేకంగా కారిడార్లను ఏర్పాటు చేయనుంది. ప్రత్యేక అరుదైన భౌగోళిక కారిడార్ల ఏర్పాటుకు ఖనిజాలు పుష్కలంగా ఉండే రాష్ట్రాలకు సహకరిస్తామని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ కారిడార్లు ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలను అనుసంధానం చేస్తాయని చెప్పారు. అరుదైన ఖనిజాల మైనింగ్, ప్రాసెసింగ్, దేశీయంగా రవాణా చేయడానికి వ్యవస్థీకృత నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి ఈ కారిడార్లను ప్రతిపాదించారు. అరుదైన ఖనిజాలను ఆధునిక సాంకేతిక పరికరాల్లో విరివిగా వినియోగిస్తారు. ప్రధానంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పవన విద్యుత్ టర్బైన్లు, మొబైల్ ఫోన్లు, రక్షణ పరికరాలకు వీటి అవసరం ఉంటుంది. అలాంటి అరుదైన ఖనిజాల నిల్వలు పుష్కలంగా ఉన్న రాష్ట్రాలను అనుసంధానం చేయడం ద్వారా సప్లయ్ చైన్ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు తక్కువ ఖర్చు, సులువుగా వేగంగా దేశీయ ఉత్పత్తి సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నాలుగు రాష్ట్రాల్లో అరుదైన ఖనిజాల నిల్వలు ఉండటమే కాకుండా, తీర ప్రాంతం కూడా సుదీర్ఘంగా ఉంటుంది. ఖనిజాలను ప్రాసెస్ చేసే మౌలికసదుపాయాలు, ఇండస్ట్రియల్ జోన్లు, రవాణాకు అనువుగా ఉండే పోర్టులు ఎక్కువగా ఉన్నాయి. ఈ ప్రాంతాలకు సహకారం అందిస్తే, అరుదైన భూ ఖనిజాల ఉత్పత్తి విషయంలో దేశీయంగా ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయవచ్చని కేంద్రం విశ్వసిస్తోంది.



# "మనిషి జాడను వెతుక్కుంటూ " కవితా సంపుటి పుస్తకావిష్కరణ

**90 ఏళ్ల అభ్యుదయ సాహిత్యం పై ఘన సదస్సు**

**అరసం రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవంతం**

**దోపిడీ వ్యవస్థలను ప్రశ్నిస్తూ ప్రజల్లో చైతన్యం**



**అనంతపురం సాహిత్యం, ఫిబ్రవరి 01, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం నగరంలోని ఆర్డిటి ఎకాలజీ సెంటర్‌లో అనంతపురం జిల్లా శాఖ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఆధ్వర్యంలో అభ్యుదయ రచయితల సంఘం 90 ఏళ్ల సాహిత్య ప్రస్థానంపై సదస్సు, అలాగే అరసం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమం బి.ఈశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరగగా, భారతీయ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు పెనుకొండ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి, విమల శాంతి సాహితీ సామాజిక సేవా సమితి అధ్యక్షులు శాంతి నారాయణ, స్పందన అనంత కవుల వేదిక అధ్యక్షులు రాజారాం గౌరవ అతిథులుగా హాజరై అభ్యుదయ సాహిత్యం, రచయితల సామాజిక బాధ్యతపై లోతైన ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమానికి అరసం ప్రధాన కార్యదర్శి డాక్టర్ తన్నీరు నాగేంద్ర ఆహ్వానం, నిర్వహణ బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, అరసం సంస్థ గత 90 ఏళ్లుగా ప్రజాసమస్యలను, సామాజిక అసమానతలను, దోపిడీ వ్యవస్థలను వారి సాహిత్యం ద్వారా ప్రశ్నిస్తూ ప్రజల్లో చైతన్యం నింపిందని వివరించారు. కవులు, రచయితలు రచించిన పలు పుస్తకాలపై సమీక్షాత్మక ప్రసంగాలు నిర్వహించడంతో పాటు విశాఖపట్నం కి చెందిన బసు పోతన రచించిన "మనిషి జాడను వెతుక్కుంటూ "కవితా సంపుటి పుస్తకావిష్కరణ జరిగింది. సమాజాన్ని సరి దిద్దే శక్తి సాహిత్యానికి మాత్రమే ఉందని, కవులు, కళాకారులు తమ కలాన్ని ప్రజల పక్షాన నిలబెట్టాల్సిన బాధ్యత ఉందని వక్తలు పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన అరసం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘ చర్చ జరిపి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాబోయే రోజుల్లో అరసం ద్వారా తెలుగు రాష్ట్రాలలో ప్రాథమిక భాష నుంచి బోధన భాష వరకు తెలుగు భాష ఉండాలని దాని స్థానంలో హిందీ భాషను ప్రతిఘటించాలని, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులను ప్రకటించే సమయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యాన్ని వ్యతిరేకించాలని తీర్మానించారు. అదేవిధంగా రచయితలు, కవులకు శిక్షణ తరగతులు, యువతలో సాహిత్యంపై ఆసక్తి పెంపొందించే కార్యక్రమాలు,సమాజానికి ఉపయోగపడే అభ్యుదయ సాహిత్య సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అరసం కార్యవర్గ సభ్యులు కడప ఈశ్వర్ రెడ్డి, మోహన్, ఉప్పరిపాటి వెంకటేశులు, చెట్ల ఈరన్న, తరిమెల అమర్నాథ్ రెడ్డి ,మధుర శ్రీ, అనితమ్మ, వరలక్ష్మి, యమునా, విద్యావతి, కుంచె లక్ష్మీనారాయణ,ఆనంద్, శివశంకర్, సీతారాం ప్రసాద్, సుబ్బరాజు, సింగారం, ఏలూరు యంగన్న, ప్రహల్లాద, మధుసూదన్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి , శేషగిరి రాయుడు, కొత్తపల్లి సురేష్ , వన్నప్ప వన్నప్ప, గోసల నారాయణస్వామి రచయితలు, కవులు,మేధావులు పాల్గొన్నారు.





# వృద్ధురాలిపై అత్యాచారయత్నం కేసులో నిందితుడు అరెస్ట్



**బనగానపల్లి ఫిబ్రవరి 01 రిపబ్లిక్ (న్యూస్)**
నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం ఎనకండ్ల గ్రామానికి చెందిన వృద్ధురాలిపై అత్యాచారయత్నానికి పాల్పడిన నిందితుడు దాట్ల అమర్నాథ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు డోన్ డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారుబనగానపల్లె పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూడ గత నెల 15వ తేదీన ఎనకండ్ల గ్రామానికి చెందిన లచ్చుమ్మ (65) అనే వృద్ధురాలిపై దాట్ల అమర్నాథ్ అత్యాచారయత్నానికి పాల్పడి, ఆమె మృతికి కారణమైనట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని చెప్పారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన బనగానపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మహిళా ఎస్సై కల్పన ఆధ్వర్యంలో విచారణ జరిపినట్లు తెలిపారు. ఘటన అనంతరం నుంచి పరారీలో ఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకుని, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్‌తో పాటు అత్యాచారయత్నం కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుడు దాట్ల అమర్నాథ్‌పై గతంలో కూడా రెండు నేర కేసులు ఉన్నాయని, పోలీస్ స్టేషన్‌కు రాకుండా తప్పించుకుంటూ తిరుగుతున్నాడని వెల్లడించారు. అనంతరం నిందితుడిని పోలీస్ స్టేషన్ నుంచి బహిరంగంగా నడిపిస్తూ బనగానపల్లె కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో బనగానపల్లె సర్కిల్ టౌన్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై కల్పనతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

---

## ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేత అల్కరాజ్...

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం జరిగిన ఫైనల్ పోరులో వరల్డ్ నంబర్ వన్ అల్కరాజ్ 2-6, 6-2, 6-3, 7-5 తేడాతో జొకోవిచ్‌పై గెలుపొందాడు. తొలి సెట్‌లో తడబడినప్పటికీ, 22 ఏళ్ల అల్కరాజ్ అద్భుతంగా పుంజుకున్నాడు. ఆ తర్వాత వరుసగా మూడు సెట్లు గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ ఓటమితో ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్స్‌లో జకోవిచ్‌కు తన 11 ఫైనల్స్‌లో తొలి ఓటమి ఎదురైంది. దాదాపు మూడు గంటల రెండు నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్ టెన్నిస్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ విజయంతో అల్కరాజ్ తన కెరీర్‌లో ఏడో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఫ్రెడ్ పెర్రీ, రోజర్ ఫెదరర్, రఫెల్ నడాల్, జకోవిచ్ వంటి దిగ్గజాల సరసన కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తి చేసిన ఎనిమిదో ఆటగాడిగా నిలిచాడు. మరోవైపు, రికార్డు స్థాయిలో 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించాలనుకున్న 38 ఏళ్ల జకోవిచ్ నిరీక్షణ మరికొంత కాలం కొనసాగనుంది.

## రవిచంద్రకు బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తున్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. అనిల్ కుమార్ సింఘాల్‌ను తక్షణమే సాధారణ పరిపాలన విభాగం (జీఏడీ)లో రిపోర్టు చేయాలని ఆదేశించింది. 1993 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అనిల్ కుమార్ సింఘాల్, 2017 మే నుంచి 2020 అక్టోబర్ వరకు తొలిసారి టీటీడీ ఈవోగా సేవలందించారు. అనంతరం గతేడాది సెప్టెంబరులో రెండోసారి ఈ పదవిని చేపట్టారు. కేవలం ఐదు నెలల కాలంలోనే ఆయన బదిలీ కావడం టీటీడీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కాగా, తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడకంపై సిట్ నివేదిక వచ్చిన కొన్ని రోజుల్లోనే ఈ బదిలీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## మీ జంగిల్ రాజ్ భూస్థాపితం కాకతప్పదు

(మొదటి పేజీ తరువాయి)

ఫోన్‌లో పరామర్శించారు. అనంతరం సీఎంను ఉద్దేశించి ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 'ప్రజాస్వామ్యంలో మీరు చేసిన తప్పుడు ఆరోపణలు తప్పని ఏకంగా కేంద్ర ప్రభుత్వానికి చెందిన ల్యాబ్‌లు ఎన్‌డీడీబీ, ఎన్‌డీఆర్ఐ నిర్ధారణ చేసిన తర్వాత, ఆ తప్పులకు మిమ్మల్ని ప్రశ్నిస్తే జీర్ణించుకోలేక అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లకు నిప్పు పెట్టడం, ఆ దుశ్చర్యలతో భయాన్ని కలిగించానని అనుకోవడం మీ భ్రమే. ఆ నిప్పు మీ ప్రభుత్వానికి మీరు పెట్టుకున్నారని గుర్తుంచుకోవాలి.' అని ఆ పోస్టులో జగన్ హెచ్చరించారు. కాగా, వైసీపీ సీనియర్ నేతలపై వరుసగా దాడులు జరుగుతున్న నేపథ్యంలో గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని మరో పోస్టులో జగన్ కోరారు. 'సీఎం చంద్రబాబు ఆదేశాలతోనే మా పార్టీ నాయకుడు అంబటి రాంబాబు ఇంటిపైకి తెలుగుదేశం పార్టీ గూండాలు వెళ్లారు. రాంబాబుపై టీడీపీ కార్యకర్తలు గూండాల్లా హత్యాయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. మీ దుర్మార్గాలను ప్రశ్నిస్తే దాడులు, హత్యాయత్నం చేస్తారా? మా పార్టీ సీనియర్ నాయకులపై వరుసగా దాడులు జరుగుతున్న నేపథ్యంలో గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతున్నా. డీజీపీ, గుంటూరు డీఐజీ, ఎస్పీతో సహా బాధ్యత వహించాల్సిన అధికారులు అందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా' అని జగన్ పేర్కొన్నారు.

# పనిచేసే వారికి పట్టం..

ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన సొంత నియోజకవర్గం కుప్పంపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. కుప్పంలో ఆదివారం నాడు నియోజకవర్గ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను వెతుక్కుని వచ్చి గౌరవిస్తానని భరోసా ఇస్తూనే, పనితీరు మార్చుకోని నేతలకు గట్టి హెచ్చరికలు పంపారు. ఇదే సమావేశంలో, నాడు నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మూడేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారికి ఉన్నత పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు. "ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టకున్నా పార్టీ జెండా మోసిన షణ్ముఖ రెడ్డికి చిత్తూరు పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడమే ఇందుకు నిదర్శనం. నిన్నటి వరకు సామాన్య కార్యకర్తగా ఉన్న ఆయన, ఈరోజు పార్లమెంట్ అధ్యక్షుడయ్యారు. ఇదే తెలుగుదేశం పార్టీలో ఉండే గుర్తింపు" అని పేర్కొన్నారు. తన కష్టాన్ని గుర్తించినందుకు షణ్ముఖ రెడ్డి భావోద్వేగానికి గురై అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని సంక్షోభాలు ఎదురైనా టీడీపీ నిలదొక్కుకోగలిగిందని, అందుకే ప్రజలు చరిత్రలో ఎన్నడూ లేనంతటి మెజారిటీని కూటమికి కట్టబెట్టారని చంద్రబాబు అన్నారు. వైసీపీ కనీసం ప్రతిపక్ష హోదాకు దరిదాపుల్లోకి కూడా రాలేకపోయిందని, ప్రజలతో మమేకమైతేనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు.
"నా రాజకీయ జీవితం 2028 నాటికి 50 ఏళ్లకు చేరుకుంటుంది. ప్రజల భవిష్యత్, వారి సంక్షేమం కోసమే నా ప్రతి ఆలోచన ఉంటుంది" అని తెలిపారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, ఒకే సీజన్‌లో హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, లేదంటే ఈ ప్రాంతం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొనేదని గుర్తుచేశారు. "రాయలసీమను రతనాల సీమ చేస్తామని చెప్పాం.. చేసి చూపించాం. దేశంలోనే ఉద్యాన ఉత్పత్తుల్లో రాయలసీమ అగ్రస్థానంలో ఉంది. దీనిని మరింత అభివృద్ధి చేస్తాం" అని హామీ ఇచ్చారు. అమరావతి వంటి నగరాలు దేశానికి అవసరమని ఆర్థిక సర్వే కూడా చెప్పిందని గుర్తుచేశారు.

# చంద్రబాబుకు ఈడీ క్లీన్‌చిట్!

(మొదటి పేజీ తరువాయి)

కోర్టులో తాను దాఖలు చేసిన అనుబంధ చార్జిషీటును న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుందని ఈడీ ఓ ప్రకటనలో వెల్లడించింది. దీంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించి.. తప్పుడు కేసులో చంద్రబాబును అరెస్టుచేయడంతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపునకు కారణమైన స్కిల్ కేసు కథ దాదాపు ముగిసినట్లేనని న్యాయనిపుణులు అంటున్నారు. చంద్రబాబుకు ఎలాంటి సంబంధం లేని ఈ కేసులో ఆయన్ను ఇరికించి, అక్రమంగా అరెస్టుచేసి 53 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైలులో పెట్టి.. సరైన సౌకర్యాలు కల్పించకుండా నరకయాతన పెట్టిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయన అవినీతికి పాల్పడ్డారనడానికి ఎలాంటి ఆధారాలూ లేవని, కేసును మూసివేయాలని దర్యాప్తు సంస్థ సీఐడీ కోరడంతో గత నెల 12న ఏసీబీ కోర్టు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. దీనిపై అప్పట్లో జగన్, వైసీపీ నాయకులు ఎంతో గగ్గోలు పెట్టారు. ఇప్పుడు ఈడీ కూడా చంద్రబాబు ప్రమేయం లేదని చెప్పడంతో వారి నోళ్లు మూతబడ్డాయి.

### ఏమిటీ స్కిల్ కేసు..

స్కిల్ డెవల్‌పమెంట్ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని 2014-19 నడుమ అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు రాష్ట్ర యువతలో నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడానికి ఉద్దేశించినది. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.3,300 కోట్లుగా అంచనా వేశారు. ఈ స్కిల్ ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయని.. రాష్ట్ర ఖజానాకు రూ.300 కోట్లు నష్టం వాటిల్లిందని ఆరోపిస్తూ వైసీపీ ప్రభుత్వ హయాంలో 2023 సెప్టెంబరు 9వ తేదీ రాత్రి చంద్రబాబుని సీఐడీ అరెస్టు చేసింది. ఈ కేసులో ఆయన రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో 53 రోజులు గడిపారు. 2023 అక్టోబరు 31న హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు.. ఈ కేసులో ఈడీ అంతకుముందే విచారణ మొదలుపెట్టింది. రాష్ట్రప్రభుత్వాన్ని మోసం చేసి.. సీమెన్స్ ప్రాజెక్టుకు కేటాయించిన నిధులను ఇతర ప్రయోజనాలకు మళ్లించి దుర్వినియోగం చేశారని సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించింది. దర్యాప్తులో డీటీఎవీసపీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వికాస్ ఖన్వేల్కర్, సీమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మాజీ ఎండీ సౌమ్యాద్రి శేఖర్ బోస్ అలియాస్ సుమన్ బోస్, వారి అనుచరులు ముకుల్ చంద్ర అగర్వాల్, సురేశ్ గోయల్.. షెల్ కంపెనీలను సృష్టించి తప్పుడు ఇన్వాయిసీల ఆధారంగా ప్రభుత్వ నిధులను మళ్లించినట్లు ఈడీ గుర్తించింది. ఇందుకు ఎంట్రీ ప్రొవైడర్ల సేవలు తీసుకుని కమీషన్లు చెల్లించినట్లు వెల్లడైంది.
ఈ కేసులో వికాస్, సుమన్ బోస్, అగర్వాల్, సురేశ్ గోయల్‌ను ఈడీ 2023 మార్చి 4న అరెస్టు చేసింది. 2023 ఏప్రిల్‌లో డిజైన్‌టెక్ సిస్టమ్స్ పేరిట ఉన్న రూ.31.20 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లను జప్తు చేసింది. అనంతరం విశాఖలోని ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా.. అదే ఏడాది మే నెలలో కోర్టు దానిని పరిగణనలోకి తీసుకుంది. తదుపరి దర్యాప్తులో ఎంట్రీ ప్రొవైడర్లకు సంబంధించిన బ్యాంకు బ్యాలెన్సులు, షేర్లను.. ఢిల్లీ, ముంబై, పుణే ప్రాంతాల్లోని స్థిరాస్తులను కలిపి రూ.23.54 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. దీంతో ఈ కేసులో మొత్తం జప్తుచేసిన ఆస్తుల విలువ రూ.54.74 కోట్లకు చేరింది. గత నెల 28న దాఖలుచేసిన అనుబంధ చార్జిషీటులో డిజైన్‌టెక్ సిస్టమ్స్, వికాస్, సుమన్ బోస్, ముకుల్ చంద్ర అగర్వాల్, సురేశ్ గోయల్ తదితరులను నిందితులుగా ఈడీ పేర్కొంది. ఇందులో ఎక్కడా చంద్రబాబు ప్రస్తావన లేదు. ఆయన ప్రమేయం ఉన్నట్లు ఎలాంటి ఆధారాలూ లేకపోవడంతో ఆయన్ను ఈ కేసులో నిందితుడిగా చూపలేమని స్పష్టం చేసింది. తదుపరి దర్యాప్తులో కొత్త అంశాలు వెలుగులోకి వస్తే తప్ప.. ఈ అనుబంధ చార్జిషీటే ఈ కేసులో చిట్టచివరిదని ఈడీ వర్గాలు పేర్కొన్నాయి.

## అంబటి కి 14 రోజుల రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ అంశంపై 'మహాపాపం' పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వద్దకు వెళ్లిన అంబటి రాంబాబు.. 24 గంటల్లో ఫ్లెక్సీ తొలగించాలని హెచ్చరించారు. శనివారం ఉదయం గోరంట్లలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం అదే మార్గంలో కారులో వెళ్తుండగా టీడీపీ శ్రేణులు అంబటిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆగ్రహించిన అంబటి రాంబాబు కారులో నుంచే తీవ్ర అసభ్య పదజాలంతో దూషించారు. ఆయన చేసిన వ్యాఖ్యలు కారులో ఉన్నవారు వీడియోగా రికార్డు చేయడంతో అవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కూటమి శ్రేణులు కారుపై కర్రలు, పిడిగుద్దులతో దాడి చేశాయి. అక్కడి నుంచి వెళ్లాలని పోలీసులు సూచించినా అంబటి వినిపించుకోకుండా మళ్లీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. కారులో నుంచి దిగేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. చివరకు అద్దం దించి సీఎం చంద్రబాబుపై తీవ్ర పరుష పదజాలంతో దూషించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనతో రాష్ట్రవ్యాప్తంగా కూటమి శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. గుంటూరు సిద్ధార్థనగర్‌లో అంబటి రాంబాబు నివాసం, కార్యాలయంపై శనివారం సాయంత్రం దాడులు జరగడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అంబటిపై తక్షణ చర్యలు తీసుకోవాలంటూ పలుచోట్ల పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, నల్లపాడు ఎస్సై కె. రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అంబటిపై కేసులు నమోదు చేసిన పోలీసులు.. శనివారం రాత్రి 10.45 గంటల సమయంలో ఆయనను అరెస్టు చేశారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు ఆయనను తరలించారు. విచారణ, వైద్య పరీక్షల అనంతరం ఆదివారం రాత్రి న్యాయాధికారి ముందు అంబటిని పోలీసులు హాజరుపర్చగా, ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయాధికారి 14 రోజులు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయాధికారి ఆదేశాలతో అంబటి రాంబాబును పోలీసులు రాజమహేంద్రవరం సెంట్రల్

## మీ ఆదేశాలతోనే ట్యాపింగ్ జరిగిందా?

(మొదటి పేజీ తరువాయి)

నివాసంలో ఆయన్ను నాలుగున్నర గంటల పాటు ప్రశ్నించారు. ఈ సమయంలో ఇంటి బయట వేలాది మంది కార్యకర్తల నిరసనలు, నినాదాలు చేశారు. భారీ బందోబస్తు మధ్య ఆరుగురు సిట్ అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. విచారణ పర్వం పూర్తిగా వీడియో రికార్డింగ్ చేశారు. అధికారులు అడిగిన పలు ప్రశ్నలకు నేరుగా సమాధానమిచ్చిన కేసీఆర్ మరికొన్నింటికి ఎదురు ప్రశ్నించారు. ఒక సందర్భంలో ఇదంతా సిల్లీ వ్యవహారమనీ, కేవలం రాజకీయ కక్షతోనే సాగిస్తున్న డ్రామా అంటూ ఆయన అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. సిట్ ఇచ్చిన నోటీసుల మేరకుడ కేసీఆర్ ఆదివారం భారీ కాన్వాయ్ తో ఎర్రవల్లి ఫామ్‌హౌస్ నుంచి మధ్యాహ్నం 12.30గంటల సమయంలో నందినగర్ నివాసానికి చేరుకున్నారు. ఇతరులు అటువైపు రాకుండా కె+సీఆర్ నివాస పరిసరాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నగర స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ విజయ్ కుమార్, మహేశ్వరం డీసీపీ నారాయణరెడ్డి, గ్రేహౌండ్స్ కమాండెంట్ రవీందర్ రెడ్డి, కూకట్‌పల్లి డీసీపీ రితురాజ్, శంషాబాద్ అదనపు ఎస్పీ ఎఎస్ రావు, ఏసీపీలు శ్రీధర్ రికార్డింగ్ పరికరాలతో ఆయన నివాసానికి చేరుకున్నారు. రెండో అంతస్తులో వెయిట్‌చేస్తున్న సిట్ అధికారుల వద్దకు న్యాయవాదులతో కలిసి మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో కేసీఆర్ వచ్చారు. విచారణ గదిలోకి న్యాయవాదులను అనుమతించ లేదు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు మొదటి అంతస్తులో ఉండి పరిస్థితిని సమీక్షించారు. మధ్యాహ్నం 3.10గంటలకు విచారణ ప్రారంభించారు. ఫోన్ ట్యాపింగ్ జరుగుతున్నట్టు మీకు ముందుగానే తెలుసా..? మీకు అవసరమైన వ్యక్తుల సమాచారం కోసం వారి ఫోన్లు ట్యాపింగ్ చేయమని అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావును ఆదేశించారా? ఈ విషయంలో అప్పటి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావును కూడా ఉపయోగించుకున్నారా? అనే ప్రశ్నలతో అధికారులు విచారణను ప్రారంభించినట్టు తెలిసింది. అయితే, ఉదయమే ఇంటెలిజెన్స్ అధికారులు సీఎంగా ఉన్న తనను కలిసి శాంతిభద్రతల సమాచారం చెప్పేవారనీ, ఆ సమాచారం ఎలా సేకరించారనే విషయం తనకు అప్రస్తుతమని కె+సీఆర్ చెప్పినట్టు తెలిసింది. దేశ భద్రత, ప్రభుత్వ సుస్థిరత, మావోయిస్టుల కదలికలపై ఇంటెలిజెన్స్ అధికారులు ఫోన్ ట్యాపింగ్ చేస్తుంటారు. అది వారి విధుల్లో భాగమని మీకు తెలియదా? అని అడగ్గా కె+సీఆర్ సిట్ అధికారులను ఎదురు ప్రశ్నించినట్టు తెలిసింది. సుప్రీం నుంచి వచ్చిన ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్టు గతంలో తాము అరెస్ట్ చేసి విచారించిన అధికారులు తెలిపిన విషయాన్ని వివరిస్తూ ..ఆ సుప్రీం మీరేనా? అని కేసీఆర్‌ను ప్రశ్నించగా దానికి ఆయన నేరుగా సమాధానమివ్వలేదని సమాచారం. కాగా, బీఆర్ఎస్ పార్టీకి రూ.1100కోట్లకుపైగా నిధులు వ్యాపారులను బెదిరించి ఎలక్ట్రోరల్ బాండ్లు వసూలు చేశారన్న ప్రశ్నలకు కూడా ఆయన సమాధానం ఇవ్వలేదు. కాగా, ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారమనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రతా చర్యల్లో భాగంగా సాధారణంగా నిర్వహించే వ్యవహారమని కేసీఆర్ వాదించినట్టు తెలిసింది. గతంలో సిట్ సేకరించిన సమాచారం, పలు ఆధారాలను కేసీఆర్ ముందుపెట్టి ప్రశ్నించారు. మధ్యలో విరామమిస్తూ రాత్రి 7.45నిమిషాల ప్రాంతంలో విచారణను ముగించి స్టేట్‌మెంట్‌పై కేసీఆర్ సంతకం తీసుకున్నట్టు తెలిసింది. రాత్రి 8గంటల ప్రాంతంలో సిట్ అధికారులు కేసీఆర్ నివాసం నుంచి వెళ్లిపోయారు. కిందికి వచ్చిన కేసీఆర్ అక్కడే ఉన్న కేటీఆర్, హరీశ్‌రావుతో సమావేశమయ్యారు.

# హుసేనాపురం హైవేపై అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దహనం చేసిన టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్

## ఓర్వకల్లు పోలీస్ స్టేషన్లో అంబటి రాంబాబు పై కేసు నమోదు





**ఓర్వకల్లు ప్రతినిధి, ఫిబ్రవరి 1,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామం నంద్యాల కర్నూలు హైవేపై అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనం చేసిన టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ అనంతరం హుసేనాపురం నుంచి ఓర్వకల్లుకు బైక్ ర్యాలీగా వెళ్లి ఓర్వకల్లు పోలీస్ స్టేషన్లో అంబటి రాంబాబు పై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు ,మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత, అసభ్య వ్యాఖ్యలు రాజకీయ విమర్శల హద్దులు దాటి ప్రజాస్వామ్య విలువలపై దాడి చేసే స్థాయికి చేరాయి.ప్రభుత్వ విధానాలపై మాట్లాడే దమ్ము, ధైర్యం లేక వ్యక్తిగత దూషణలకు దిగడం వైసీపీ రాజకీయ పతనానికి నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతోనే రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు పూర్తిగా ముగింపు వచ్చింది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు

క్రమశిక్షణ, సహనం కలిగిన వారు.ఆ సహనాన్ని పరీక్షించవద్దని మేము స్పష్టంగా హెచ్చరిస్తున్నాం, తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగింది ఇది తిరుగులేని నిజం. ఈ ఘోర తప్పును కప్పిపుచ్చుకోవడానికివైసీపీ నేతలు అడ్డంగా వాదనలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. తిరుమల పవిత్రతకు సంబంధించిన అత్యంత సున్నితమైన విషయం. తప్పు చేసినవారు తిరుమల వెళ్లి వెంకన్న స్వామికి ముందుగా క్షమాపణలు చెప్పాలి.అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై చేసిన దూషణలకు వైసిపి అంబటి రాంబాబు బహిరంగంగా ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాల్సిందే. ఇకపై అంబటి రాంబాబు నుంచి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం కాకూడదని కఠినంగా హెచ్చరిస్తున్నాం. లేకపోతే తెలుగుదేశం పార్టీ తరపున తగిన విధంగా, తగిన స్థాయిలో ప్రతిస్పందన దాచలేరు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వైసీపీ ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి కి నిరసనసెగ

## యెమ్మిగనూరు వద్దు ఆదోని జిల్లా కావాలని స్పష్టమైన వైఖరిని తెలియజేసిన ఎమ్మిగనూరు వైసిపి







**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 1,(రిపబ్లిక్ న్యూస్):**

ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో 29వ రోజు నిరాహార దీక్షలో కొనసాగుతున్న తరుణంలో ఎమ్మిగనూరు వైసిపి ఇన్చార్జ్ రాజీవ్ రెడ్డి గారిని జేఏసీ నిరసనకారులు అడ్డుకున్నారు. ఎమ్మిగనూరు జిల్లా కావాలని దాదాపుగా 29 రోజులు దీక్షలు జరుగుతున్న మీరు ఎందుకు కన్నెత్తి చూడలేదని జేఏసీ నాయకులు ప్రశ్నించారు. స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని జేఏసీ నాయకులు ప్రశ్నించగా ఆదోని జిల్లా కావాలని తెలియజేయడంతో జేఏసి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు ప్రజలు ఎమ్మిగనూరు అభివృద్ధి అవసరం లేని మీ వైసిపి నాయకులు ఆదోనిలో పోటీ చేయాలని ఆదోని ఓట్లు సీట్లు తో గెలవాలని జేఏసీ నాయకులు సమాధానమిచ్చారు. ఎమ్మిగనూరు ప్రజలు వైసిపి పార్టీని పూర్తిగా మర్చిపోవాలని జేఏసీ నాయకులు ఎమ్మిగనూరు ప్రజలకు తెలిపారు. కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. వైసిపి పార్టీ నాయకులను ఎమ్మిగనూరు జిల్లాపై వాళ్ళ వైఖరిని ప్రశ్నిస్తున్నామని తెలిపిన పోలీసులు వినకుండా లాగి పాడేయడం ఉద్యమకారులను అగౌరవపరచడమేనని జేఏసీ నాయకులు తెలిపారు. నెల రోజులుగా కుటుంబాలను వదిలి ఆహారాన్ని వదిలి ఎమ్మిగనూరు ప్రజల కొరకు ఎమ్మిగనూరు అభివృద్ధి కొరకు రోడ్లమీద కూర్చొని నిరసన తెలుపుతుంటే పోలీసులు డ్రామా అనడం చాలా బాధాకరమని జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. జెఏసి ఆధ్వర్యంలో రాబోయే రోజులలో ఎక్కడ వైసిపి ఎన్నికల ప్రచారం చేస్తుందో అక్కడ ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ వాళ్ళ యొక్క నిజస్వరూపాన్ని తెలియజేయడానికి ఉంటామని జేఏసీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రాము రంగయ్య చిన్ని ప్రసాద్ గోవిందమ్మ పరమేష్ నాని తదితరులు పాల్గొన్నారు.

# పరాకాష్టకు చంద్రబాబు దుర్మార్గ పాలన

**గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వైవిఆర్**

**అంబటి పై హత్యాయత్నం హేయనీయం**

**తక్షణం కేంద్రం, గవర్నర్ జోక్యం చేసుకోవాలి**

**రాష్ట్రంలో గాడితప్పిన లా అండ్ ఆర్డర్**

**లడ్డూ విషయంలో వాస్తవాలు**

**బహిర్గతమవడంతో ఫ్రస్టేషన్లో చంద్రబాబు**

**ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎంతవరకైనా వెళ్తాం**

**వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత స్పష్టీకరణ**



**అనంతపురం గుంతకల్లు, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్రంలో చంద్రబాబు దుర్మార్గపు పాలన పరాకాష్టకు చేరిందని వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఆదివారం గుంతకల్లులో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. టాస్క్ఫోర్స్ సభ్యులు రాచమల్లు శివప్రసాద్రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి (సమన్వయం) వజ్ర భాస్కర్రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు బోయ తిప్పేస్వామి, హాజరయ్యారు.



**సీఎం హోదాలో చంద్రబాబే దుష్ప్రచారం**

ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ గుండాలు హత్యాయత్నం చేయడాన్ని అనంత వెంకటరామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలకు తావు ఇవ్వకూడదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందువుల విశ్వాసాలను మంటగలుపుతున్నారని మండిపడ్డారు. పవిత్రమైన తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారని సీఎం హోదాలో చంద్రబాబే దుష్ప్రచారం చేశారన్నారు. తాజాగా సీబీఐ సిట్ నివేదికలో జంతువుల కొవ్వు లేదని వెల్లడైందన్నారు. నిజాలు బయటకు రావడంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి నాయకులు ఫ్రస్టేషన్లోకి వెళ్లిపోయారని తెలిపారు. పైగా వాస్తవాలను పక్కదోవ పట్టిస్తూ ఫ్లెక్సీలు వేసి మరోసారి అసత్య ప్రచారాలకు దిగారన్నారు.

**రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయి**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిని కించపరిచేలా పోస్టర్లు వేయించారని మండిపడ్డారు. ఫ్లెక్సీలను తొలగించడానికి వెళితే పోలీసుల ముందే మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ గూండాలు హత్యాయత్నం చేశారని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని, పోలీస్ వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు. ఇటీవల హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై కూడా టీడీపీ గూండాలు దాడి చేశారని, మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనిపై కూడా దాడికి పాల్పడ్డారని గుర్తు చేశారు. తిరుమల లడ్డూ విషయంలో ఫిర్యాదు చేయడాని వెళితే మాజీ హోంమంత్రి సుచరితను కూడా పోలీస్ కార్యాలయంలోకి అనుమతించలేదని చెప్పారు. రాష్ట్ర డీజీపీ బంట్రోతుగా మారిపోయారని విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలపై తక్షణం కేంద్రం



స్పందించాలని, గవర్నర్ జోక్యం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు ఎంతవరకైనా వెళ్తామని.. దౌర్జన్యాలకు ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. కూటమి కార్యకర్తలను చంద్రబాబు, పవన్ కల్యాణ్లు కంట్రోల్లో పెట్టుకోవాలని సూచించారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.



# ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దహనం




**మల్లాపూర్ ఫిబ్రవరి 1 (రిపబ్లిక్ న్యూస్)**

మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి సిట్ నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ దీ=ూ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మని దహనం చేసారు. రేవంత్ రెడ్డికి పాలన చేయడం చేతగాక డైవర్షన్ కోసం కేసీఆర్ పై కక్షపూరితంగా సిట్ విచారణ పేరుతో ఇబ్బందులు పెడుతున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉపసర్పంచ్ నందిని మల్లేష్ వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవ హక్కుల్లో సమానత్వం బలమైన పునాది

## క్యాలండర్ ఆవిష్కరణలో నవోదయ సిధ్ధార్థ



**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 1( రిపబ్లిక్ న్యూస్)**

మానవ హక్కుల్లో సమానత్వ హక్కు సమాజానికి బలమైన పునాది అని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ నవోదయ సిద్ధార్థ అన్నారు. ఆదివారం ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ 2026 క్యాలెండర్ ను సంగారెడ్డి జిల్లా సంస్థ భస్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పౌరుడిని కులం, మతం, లింగం, ఆర్థిక స్థితి ఆధారంగా కాకుండా సమానంగా చూడాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కును ప్రజలంతా అవగాహన చేసుకొని, ఆచరణలో పాటించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దెల గాల్ రెడ్డి మరియు రాష్ట్ర కమిటీ జనరల్ సెక్రటరీ ఆందోల్ మల్లేశం, ఆందోల్ నియోజక వర్గ ఇంఛార్జ్ బహుజన ప్రసాద్ మరియు కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు, రాష్ట్ర నాయకులు కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేతల సమస్యలకు బుట్టా కుటుంబం అండగా ఉంటుంది






**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 1,(రిపబ్లిక్ న్యూస్)**

ఎమ్మిగనూరులోని పద్మశాలి కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేతల మహాసభ ఆదివారం జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివనీలకంఠ, చేనేతల సమస్యలకు తమ కుటుంబం అండగా ఉంటుందని, ఉపాధి, ఆర్థిక భరోసా కోసం కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. వైహెచ్ఎల్ యాప్ ద్వారా చేనేత వస్త్రాలకు న్యాయమైన ధరలు కల్పిస్తామని, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు ఉన్నారు

# రఘు సెల్ వరల్డ్ పై విజిలెన్స్ తనిఖీలు చేయాలి

## -- విద్యార్థి సంఘాల డిమాండ్




**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 1,(రిపబ్లిక్ న్యూస్):**

ఎమ్మిగనూరులోని రఘు సెల్ వరల్డ్ యాజమాన్యంపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని సమైక్య విద్యార్థి సంఘాల నాయకులు బి.మహేంద్ర బాబు, ఉదయ్, శేఖర్ నాయుడు ఆదివారం డిమాండ్ చేశారు. ప్రజలకు అధిక ధరలకు మొబైల్స్ అమ్ముతూ, జీఎస్టీ, ఆదాయపు పన్ను, అమ్మకం పన్ను వంటి ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను ఎగవేస్తున్నారని, కొనుగోలుదారుల నుంచి అదనంగా జీఎస్టీ వసూలు చేస్తూ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అనధికారికంగా ఉన్న మొబైల్స్ ను సీజ్ చేయాలని, దుకాణం ముందు వాహనాల పార్కింగ్ తో ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్నారని, దీనిపై అధికారులు స్పందించాలని కోరారు.

## పెద్దపాడు గ్రామంలో సూరత్ నుండి చెన్నై ఎక్స్ప్రెస్ హైవే భూ నిర్వహితులసమస్యల సదస్సు




**కల్లూరు ప్రతినిధి, ఫిబ్రవరి 1, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం రోజు పెద్దపాడు గ్రామంలో జరిగినటువంటి సూరత్ నుండి చెన్నై ఎక్స్ప్రెస్ హైవే భూ నిర్వహితులసమస్యల పరిష్కారానికి సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం మాట్లాడుతూ పెద్దపాడు, పందిపాడు, సల్కాపురం, లక్ష్మీపురం, కల్లూరు గ్రామాల రైతులు తమకు జీవనాధారం అయినటువంటి పొలాలను ప్రభుత్వానికి ఇచ్చి నష్టపోయారు. అలాంటి రైతుల మిగులు పొలాలకు వెళ్లడానికి రోడ్డుకి ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేసి ఇంటర్నల్ టర్నల్స్ వేయాలని ఇప్పటికి కూడా గూగుల్ మ్యాప్ లో లక్ష్మీపురం, పందిపాడు గ్రామాల మ్యాపులో సర్వేనెంబర్ 30,31 ప్రక్కన 40 అడుగుల రోడ్డు గతంలో నుంచి ఇప్పటికి కూడా ఉంది . అలాంటిదే రైతు పొలాలకు వెళ్లడానికి రాస్తా లేకుండా చేయడం చాలా బాధాకరమైన తక్షణమే సర్వేస్ రోడ్లు వేయాలని లేని ప్రక్క్యంలో ఐదు గ్రామాల రైతులతో కలిసి ఉధృతంగా పోరాటాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు చేశారు. అదేవిధంగా సూరత్ టు చెన్నై ఎక్స్ప్రెస్ హైవే భూ నిర్వాసితుల కమిటీ పెద్దపాడు గ్రామంలో ఎన్నుకోవడం జరిగింది. కమిటీకి అధ్యక్షులుగా;కే జగన్నాధం , అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులుగా: బి రాముడు, ,నరసింహులు, కార్యదర్శిగా సంజన్న, సహాయ కార్యదర్శులుగా వెంకట శివుడు, డి శ్రీనివాసరావు, కమిటీమెంబర్స్ గా ; పరమేశు, వెంకటస్వామి, నాగరాజు, వెంకటరమణ, వీరేసు, శివన్నారాయణ, వెంకట రామచంద్రుడు తదితరులను ఏకగ్రీవంగా అనుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు, ఓర్వకల్లు రైతు సంఘం నాయకులు రమేష్, రైతులు పాల్గొన్నారు

## టీడీపీ నిరసన-- అంబటి దిష్టిబొమ్మ దహనం



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 1,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం ఎమ్మిగనూరులో టీడీపీ నేతలు అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో పట్టణ, గ్రామస్థాయి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ముఖ్యమంత్రి ప్రతిష్టకు భంగం కలిగించే ప్రవర్తనను సహించబోమని స్పష్టం చేశారు

## ఇ ప్రభుత్వం గుండాల రాజ్యం




**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 1,(రిపబ్లిక్ న్యూస్):**ఎమ్మిగనూరులో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే ఎర్రకోట రాజీవ్ రెడ్డి నేతృత్వంలో నిరసన ధర్నా జరిగింది. కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, ఇది ప్రభుత్వం కాదని, గుండాల రాజ్యమని జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కూటమి నేతల దాడి, అక్రమ అరెస్టులను ఖండించారు. ప్రభుత్వం చట్టాన్ని పాటించకపోవడం ప్రజాస్వామ్యానికి ముప్పని, అంబటిని విడుదల చేసి, దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 15 సంవత్సరాల నుంచి గ్రానైట్ ఉచిత సేవా కార్యక్రమం



**గుత్తి ఫిబ్రవరి 01 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని మారుతి కడప గ్రానైట్ ఫ్యాక్టరీ యజమాన్యం వారు గ్రానైట్ బండలు 15 సంవత్సరాల నుంచి ఉచితంగా హిందూ ముస్లిం క్రిస్టియన్ దేవాలయాలకు బండల రామాంజనేయులు ఉచితంగా అందజేస్తున్నాడు ఆయన మాట్లాడుతూ ఇది నా గొప్పతనం కాదు దేవుడు నాకు ఇచ్చిన దాంట్లో కొంత భాగము దేవాలయాలకు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నా వంతు సహాయము నాకు దేవుడు ఇచ్చిన కొద్దిపాటి లోనే నా వంతు సహాయ సహకారాలు మానవసేవే మాధవసేవ సేవా కార్యక్రమం మాదిరిగా చేస్తున్నానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బండల రామాంజనేయులు ప్రభాకర్ నాగరాజు రామాంజనేయులు రమేష్ విజయ్ కుమార్ ఓబులేష్ రంగస్వామి పాల్గొన్నారు

## అభివృద్ధికి ఆమడ దూరం లో
# వి తిమ్మాపురం




**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి,01, (రిపబ్లిక్ న్యూస్):**
దేశ అభివృద్ధికి పల్లెలే పట్టుకొమ్మలు అనే రాజకీయ నాయకులు ఊక దుంపడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం అభివృద్ధి పూర్తిస్థాయిలో కనిపించడం లేదు ఎన్ని ప్రభుత్వాలు మారినా మంత్రాలయం మండలం లోని వి తిమ్మాపురం గ్రామ అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది.అర్ధ శతాబ్దానికి పైగా పంచాయతీగా కొనసాగుతున్న ఎందరో సర్పంచులు మారుతున్న మౌలిక సదుపాయాల కల్పనలో నామమాత్రంగానే ఉంది.ప్రస్తుతం గ్రామ జనాభా 1800ల కు పైగా ఉంది. ఓటర్ల సంఖ్య పరంగా 1100 అలాగే తిమ్మాపురం గ్రామానికి భవనం మాత్రమే నిర్మాణం పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులో ఉంది. దీని వల్ల ప్రజలకే కాక సచివాలయ సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుంది. అలాగే రైతు భరోసా కేంద్రం అందుబాటులో ఉంది అలాగే త్రాగునీటి విషయానికి



వస్తే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్ పథకం కింద రూ 10 లక్షలు విడుదల కాగా అందులో సగం పని మాత్రమే పూర్తి చేసి మిగతా పని వదిలేశారని ఇళ్లకు పూర్తిస్థాయిలో కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. అలాగే గ్రామంలోని పురాతన చేదు సేరువు, అప్పట్లో పై ఆధార పడాల్సి వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు ఇప్పటి విషయానికొస్తే గ్రామంలో కొన్ని ఎస్సీ, బీసీ వార్డుల్లో నీటి సమస్య అధికంగా ఉన్న కొన్ని వార్డులలో సమస్యలు లేవు. మౌలిక సదుపాయాలు విషయంలో కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామ సర్పంచ్ గ్రామంలోనే తక్కువగా ఉంటారని వేరే గ్రామంలో ఎక్కువ ఉంటారని గ్రామ సర్పంచ్ అయినప్పటినుండి ఇప్పటివరకు గ్రామాన్ని పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

**వి తిమ్మాపూరం గ్రామ సర్పంచ్ టి విరారెడ్డి వివరణ**
గత వైసిపి ప్రభుత్వంలో చాలా అభివృద్ధి పనులు చేపట్టాం సచివాలయం నిర్మాణం పూర్తి, రైతు భరోసా కేంద్రం, నీటి వసతికి పైపులైన్లు ఏర్పాటు, వీధి దీపాల నిర్వహణ సమర్ధవంతంగా నిర్వహిస్తున్నాం. అలాగే ఎస్సీ కాలనీ బీసీ కాలనీలో రహదారుల నిర్మాణం పూర్తి చేశాం. బీసీ తదితర కాలనీలలో రహదారులు పూర్తి చేసాము. బీసీ కాలనీలో రోడ్లు పూర్తి చేశాం. అలాగే . ఇంకా జరగాల్సిన పనులు అనేకంగా ఉన్నాయని, వాటికి సంబంధించి నిధులు అందుబాటులోకి వచ్చిన వెంటనే మిగతా పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు.

## రైతు ఆదాయ ఎందుకు దోహదపడని కేంద్ర బడ్జెట్



**కల్లూరు ప్రతినిధి, ఫిబ్రవరి 1, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం రోజు రైతు ఆదాయ పెంపుకు దోహదపడని కేంద్ర బడ్జెట్ లేదని వేదుక ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి పంపన్న గౌడ్ మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బిబి రాముడు మాట్లాడుతూ

కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక శాఖ మంత్రులు శ్రీమతి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతుల యాదయ్య పెంపుకు వ్యవసాయ అభివృద్ధికి ఏమాత్రం దోహదపడేలా లేదని 53.47 లక్షల కోట్ల అంచనా వ్యాయామంతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ అనుబంధ రంగాలకు 1.62.671 కోట్లు మాత్రమే కేటాయించడం దీని ద్వారా వ్యవసాయ రంగం ఎలా అభివృద్ధి చెందుతుంది

నూటికి 60 శాతం పైగా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల గ్రామాభివృద్ధికి 2.73 లక్షల కోట్ల మాత్రమే కేటాయించడం పై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే ఈ బడ్జెట్ తో గ్రామ సీమాలు వ్యవసాయ అభివృద్ధి చెందకుండా దేశ అభివృద్ధి ఎలా ముందుకు పోతుందని, అదేవిధంగా కేంద్ర ఆర్థిక మంత్రి ప్రతిపాదిస్తూ ఈ కేటాయింపులతో రైతులకు ఆదాయం పెరుగుతుంది డిజిటల్ అగ్రి స్టాక్ వంటి మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సాధించామని చెప్పడం హాస్యస్పందంగా ఉందని గ్రామీణ ప్రాధాన్ అభివృద్ధికి వ్యవసాయంగా రంగా అభివృద్ధికి కేటాయింపులు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. నూటికి 62% శాతం మంది ప్రజలు గ్రామాలలో జీవన సాగిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జెట్ రూపొందాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి గతంలో కేంద్ర ప్రభుత్వం 90% నిధులు కేటాయిస్తుండగా ఇటీవల రూపొందించిన విబిజీ రాంజీ చట్టంలో కేవలం 60% మాత్రమే నిధులు కేటాయించారని ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయింపులు తగ్గించుకుంటూ పోవడంతో ఉపాధి కల్పన ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు.

బిజెపి ఎన్నికల వాగ్దాన ప్రకటించిన 2 కోట్ల ఉద్యోగ కల్పన పై ఎటువంటి ప్రణాళిక బడ్జెట్లో కాన రాయలేదు . మద్దతు ధరలు అమలు చేయుటకు ప్రత్యేక నిధులు కేటాయించకుండా వ్యవసాయ అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందన్నారు పశు వైద్యాన్ని ప్రైవేటుకరించే దిశగా బడ్జెట్ ఉందని మండిపడ్డారు రైతాంగ ఉత్పత్తుల కొనుగోళ్ల ధరల స్థిరీకరణ నిధి కేటాయింపు పట్ల బడ్జెట్లో స్పష్టత ఇవ్వాలని కోరారు. కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి 10% నిధులు కేటాయింపు చేయాలని అప్పుడే బిజెపి చెప్పే వికసిత భారత్ లక్ష్యం నెరవేరే అవకాశాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న పోలవరం ప్రాజెక్టుతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక నిధులు కేటాయింపులు పెంచాలని నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ సమాగ్రాభివృద్ధికి దోహదపడేలా బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష ఎంపీలు వ్యవసారంగా అభివృద్ధికి గ్రామీణ ప్రాంత పురోభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి కి దోహదపడే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు పెంపుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు

## రాజ్యాధికారం దిశగా బహుజనల పోరాటం

### -పాలంరెడ్డి.

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 1 రిపబ్లిక్ న్యూస్.**
ఓటర్లుగా సమాజంలో అధిక శాతం లో ఉన్న బహుజనులు రాజ్యాధికార సాధనలో వెనుకబడి అనగదొక్కబడుతున్నారని పొలం రెడ్డి మల్లికార్జున ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు, భజనలు సమాజంలో నిరక్షరాస్యత, ఆర్థిక అసమానతలు, అగ్రకులాల లోపాయి కర్రీ మాటలు విని రాజ్యాంగం ద్వారా సంక్రమించిన రాజ్యాధికారాన్ని దూరం చేసుకుంటున్నారని బహుజనులు మేల్కొని తమ హక్కులను రాజ్యాధికారాన్ని అందుకోవాల్సిన సమయం ఆసన్నమైనదినే ఆ దిశగా అందరూ ముందుకు వెళ్లాలని ఆయన బహుజనులకు పిలుపునిచ్చారు, తిరుపతి అంబేద్కర్ భవన్లో ఆల్ ఇండియా బహు జన సమాజ్వాది పార్టీ రాష్ట్ర



కన్వీనర్ పరంజ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించడం జరిగినది సమాజ్వాది పార్టీ జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు, అనంతరం ఈ సమావేశంలో పరంజ్యోతి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలు నానాటికి అనగదొక్కబడుతున్నారని రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవడంలో మనం వెనుకంజులో ఉన్నామని తక్కువ సంఖ్యలో ఉన్న అగ్రకులాల వారు రాజ్యాధికారం అనుభవిస్తూ అధిక సంఖ్యలో ఉన్న బహు జనులకు ఆ ఫలాలు అందకుండా చేస్తున్నారని మనం మేల్కోవలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు, జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ మాట్లాడుతూ బహుజనలంతా ముందుకు సాగాలని రాజ్యాధికారం సాధించాలని ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా రాజ్యాధికారణ్య సాధించే దిశగా ఐక్యమై పోరాడాలన్నారు ఈ కార్యక్రమంలో సరస్వతి, బడుగు బలహీన వర్గాల మహాసేవ సమితి నాయకులు కార్యకర్తలు,సమాజ్వాది పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## డైవర్షన్ పాలిటిక్స్ చంద్రబాబు నైజం

**సనాతన ధర్మాన్ని అవహేళన**
**ప్రజాస్వామ్యాన్ని కాపాడండి**
**రాష్ట్రపతి పాలన విధించండి**
**అంబటి పై దాడిని ఖండిస్తున్నాం**
**బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్**




**అనంతపురం క్రైమ్, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):**
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, ప్రజలను మభ్యపెడుతూ అల్లర్లు సృష్టిస్తున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అనేక హామీలను ఇచ్చి, అవి నెరవేర్చడంలో చేతకాక అధినేత జగన్ మోహన్ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తూ.. వైయస్సార్సీపి పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. శ్రీవారి లడ్డులో కల్తీ జరిగింది అంటూ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ప్రెస్ మీట్ లు పెట్టి మరి లడ్డులో కల్తీ జరిగిందంటూ రాష్ట్ర ప్రజలను కాకుండా... కోట్లాది మంది వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడడం జరిగిందన్నారు. ఒకరేమో పంది కొవ్వు కలిసిందంటూ.. మరొకరేమో జంతువుల కొవ్వు వాడారంటూ ఇష్టం వచ్చినట్లు ఒక్కొక్కరు ఒక్కో విధంగా హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడడం జరిగిందన్నారు. ఇప్పుడు తిరుపతి లడ్డూలు కల్తీ లేదని సీబీఐ బృందం నివేదికలో తేలితే.. దాన్ని సంతోషించకుండా మళ్లీ నిందలు వేస్తారా అని ప్రశ్నించారు. గతంలో టీడీపీ నాయకులు ఉసురు ప్రవర్తన చేస్తే అప్పుడు ఏమయ్యారు.. జగన్మోహన్ రెడ్డిని ఆయన కుటుంబాన్ని తిట్టిన ఏ ఒక్కరైనా క్షమాపణలు చెప్పారా అని బీసీ రమేష్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ నాయకులకు మాత్రమే చట్టాలు వర్తిస్తాయా.. టీడీపీ నాయకులకు వర్తించవని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లపై అనేక దాడులు జరిగితే ఏ ఒక్కరు స్పందించకుండా.. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది అంటూ లోకేష్ అనడం ఏంటని ప్రశ్నించారు. కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులను టిడిపి నేతలు టార్గెట్ చేశారని, గతంలో వంగవీటి రంగా ను చంపడం జరిగిందని, మొన్న ముద్రగడ పద్మనాభం పై.. ఈరోజు మాజీ మంత్రి అంబటి రాంబాబును ఇలా చేయడం తగదన్నారు. రాష్ట్రంలో కాపు నేతగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాపు నేతలపై దాడులు జరుగుతున్న మౌనం ఎందుకు పాటిస్తున్నారో అర్థంకాని విషయం అన్నారు. చంద్రబాబు పాలనలో పోలీసు వ్యవస్థకు మాయని మచ్చగా ఏర్పడుతుందని.. అది గమనించి పోలీసు వ్యవస్థ రాష్ట్రంలో మంచిగా నడుచుకోవాలని తెలియజేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిలు గమనించి తగిన చర్యలు తీసుకోవాలని వైసీపీ తరపున కోరుతున్నామన్నారు. కులాల మతాల పేరుతో రాజకీయాలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, టిడిపి నేతలకు ఆ వెంకటేశ్వర స్వామి మంచి బుద్ధి ప్రసాదించాలని బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ వేడుకున్నారు.

# రాంబాబు మాటలు జుగుప్సాకరం

**అంబటి బేషరతుగా క్షమాపణ చెప్పాలి**

**శింగనమల ఎమ్మెల్యే శ్రావణి శ్రీ డిమాండ్**

**లా అండ్ ఆర్డర్ అంబటిని కాపాడుతోంది**

**వైసిపి పార్టీని తరిమికొట్టే పరిస్థితి**



**అనంతపురం ప్రతినిధి, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు గారి పై వ్యక్తిగత దూషణలు చేసిన వైసీపీ నేత అంబటి రాంబాబు బేషరతుగా క్షమాపణ చెప్పాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు నియోజకవర్గ టీడీపీ శ్రేణులతో కలిసి, అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆంబోతు రాంబాబు డౌన్ డౌన్ .... మదమెక్కిన ఆంబోతుకు తగిన శాస్త్రి జరగాలి అంటూ రాంబాబు ఫోటో లను చేతపట్టి దహనం చేసి... ఆంబోతు వెంటనే క్షమాపణ చెప్పాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

**మీరు కుట్రలును ప్రజలు గమనిస్తున్నారు**

ఈ సందర్భంగా పత్రికా విలేకరుల సమావేశంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ వైసీపీ నాయకులు అధికారం కోల్పోయినప్పటి నుండి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, రాష్ట్రంలో గొడవలు జరిగేందుకు అశ్లీల, అసభ్య వ్యాఖ్యలతో కూటమి ప్రభుత్వం మీద చేస్తున్న కుట్రలును ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.దేశంలోనే కాదు, ప్రపంచ స్థాయిలో పేరొందిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారి పై అంబటి రాంబాబు మాట్లాడిన పదజాలం చూసి, రాష్ట్ర మహిళలు వైసీపీ పార్టీని ఛీ గొట్టుతున్నా, వైసీపీ నేతలకు సిగ్గులేదని పేర్కొన్నారు. రాంబాబు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర మహిళలందరికీ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై సభ్యసమాజం తలదించుకునే విధంగా 75 సంవత్సరాల మహా నాయకుడు 40 సంవత్సరాలుగా సుదీర్ఘ ప్రజా క్షేత్రంలో ఉంటూ రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం భాగమైనటువంటి వ్యక్తిపై మాట్లాడడం సరైన పద్ధతేనా అంటూ మండిపడ్డారు. గత ప్రభుత్వం వైసీపీ అరాచక పాలనలో రాష్ట్రాన్ని రావణ కష్టం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి నోచుకోలేనిది, ప్రజల ఇబ్బంది పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు జుగుప్సాకరంగా ఉన్నాయంటూ ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలుగా గత వైసిపి ప్రభుత్వం ఎలా పరిపాలించిందో మీకు తెలియదా.. అంటూ ... రపరపా అంటూ వైసిపి నాయకుడు జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు. అంబటి రాంబాబుకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని, భార్య, తల్లి ఉంటారు కదా మీరు మాట్లాడిన మాటలు వారికి చూపించండి మీ ఇంట్లో వాళ్ళు కచ్చితంగా మిమ్మల్ని చెప్పుతో కొడతారంటూ చురకలాంటించారు. ప్రజల కోసం అహర్నిశలు పనిచేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన తప్పు ... ప్రజల సైతం నిల్చున్నందుకేనా మీరు ఇలాంటి మాటలు అనాల్సి వచ్చిందన్నారు. మీరు వాడిన పదజాలాలు ఎలా ఉన్నాయి... సభ్య సమాజానికి, యువతకు మీరు ఏం నేర్పిస్తున్నారు. ఇలాంటి మీరా రాజకీయాల్లో ఉండేది అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.



మీకై మీరు సన్యాసం తీసుకునే రోజులను ప్రజలు ఇచ్చారని, మీకు తీర్పునిచ్చి మీ స్థానం ఏంటో గుర్తుచేసి కేవలం 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. రాంబాబు కచ్చితంగా చంద్రబాబు నాయుడుకి, మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.

అభివృద్ధి అద్భుతంగా జరుగుతోంది చంద్రబాబు నాయుడుకి మంచి పేరు వస్తుందని ఉద్దేశంతోనే రాష్ట్రంలో అలజడలు సృష్టిస్తున్నారన్నారు. ఈరోజు మీరు ఉపయోగించిన పదజాలాలను చూస్తుంటే సిగ్గేస్తోందని, అంబటి రాంబాబుని అరెస్టు చేసి తప్పు చేశారని, ప్రజలు తిరగబడుతున్నారని, మీరు ఆయన్ని ప్రజల్లోకి వదలండి అని ప్రజలు ఏం చేస్తారో మీరే చూడాలన్నారు. ఇప్పటికి కూడా శాంతిభద్రతల సిస్టం అంబటి రాంబాబుని కాపాడుతోందన్నారు అన్నారు. ఎలాంటి సంస్కృతిలో మీరు బతుకుతున్నారని, సమాజాన్ని మీరు ఎటువైపుకు తీసుకెళ్తున్నారని ఘాటు విమర్శలు చేశారు. రాష్ట్రాన్ని ఐదు సంవత్సరాలలో అల్లకల్లోలం చేశారన్నారు.

మా సహనాన్ని మీరు చేతగానితనంగా అనుకుంటే తప్పు అని... మా నాయకుడిని, నారా లోకేష్ ని ఒక్క మాటంటే మాత్రం రాష్ట్రాన్ని అల్లకల్లో చేసి వైసిపి పార్టీ ఇక్కడ లేకుండా తన్ని తరిమి తరిమి కొట్టే పరిస్థితి వస్తుందన్నారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ సంగం కార్యనిర్వహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్,జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు అది నారాయణ,జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి అనిల్ ,జిల్లా టీడీపీ కార్యదర్శి వేణు ,శింగనమల మండల కన్వీనర్ మారుతి నాయుడు, నార్పల మండల కన్వీనర్ కుళ్ళయప్ప ,శింగనమల సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ, నార్పల సింగిల్ విండో అధ్యక్షులు మహేష్ నాయుడు ,శింగనమల ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ,సౌత్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ శేఖర్ , నార్పల సాగునీటి సంఘం అధ్యక్షులు పరంధామయ్య ,బుక్కరాయసముద్రం మండల టీడీపీ అధికార ప్రతినిధి ఓబులపతి , తెలుగుదేశం పార్టీ క్లస్టర్,బూత్,యూనిట్ ఇంచార్జీలు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో జోరుగా ఇంటింటి ప్రచారం.

### కౌన్సిలర్ అభ్యర్థి తోట్ల రామకృష్ణ.





**అందోల్ ఫిబ్రవరి 1 ( రిపబ్లిక్ న్యూస్)**అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డు లో ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇచ్చిన హామీలను మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజలకు వివరిస్తున్నారు. ప్రతి ఇంటికి సంక్షేమాన్ని చేరే దిశగా కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ఆయన అన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు తీసుకొని వార్డ్ అభివృద్ధి కోసం ముందుకు తీసుకువెళ్తానని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి తోట్ల రామకృష్ణ అన్నారు.

## 8వ వార్డులో ఇంటింటి ప్రచారం.

### -కాంగ్రెస్ అభ్యర్థి బండల సంతోష్.





**అందోల్ ఫిబ్రవరి 1 ( రిపబ్లిక్ న్యూస్)** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బండల సంతోష్ కుటుంబ సమేతంగా ఇంటింటి మహిళలకు బొట్టు పెట్టి ప్రచారం చేస్తూ మంత్రి దామోదర్ రాజనర్సింహ అండదండలతో వార్డులో ఉన్నటువంటి సమస్యలన్నిటిని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే మన వార్డ్ అభివృద్ధి కోసం మన వార్డు కీ కావలసినటువంటి నిధులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు తీసుకొని అభివృద్ధి చేస్తానని ప్రజలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రొయ్యల విజయ్ కుమార్, పాండు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్‌కు సిట్ నోటీసులపై అందోల్ జోగిపేట లో

## బిఆర్ఎస్ నిరసన బైక్ ర్యాలీ.

### మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్.





**అందోల్ ఫిబ్రవరి 1( రిపబ్లిక్ న్యూస్ )**బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు రేవంత్ రెడ్డి గారి బొమ్మను ధ్వంసం చేసి పెద్ద ఎత్తున నిరసన ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నల్ల జెండాలు చేతబట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్ పై కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లూరి శేఖర్, బిఆర్ఎస్ పార్టీ నియర్ నాయకులు రామా గౌడ్ , మాసంపల్లి నారాయణ, డిబి నాగభూషణం, సారా శ్రీధర్ , రత్నం గౌడ్, సంజీవులు , తాలూకా లక్ష్మణ్ , షకీల్ , సంతోష్ , శివ , రఫిక్ , రొయ్యల సత్యం , దివిటీ శివ , మల్కల బలరాం ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 5వవార్డులో జోరుగా ఇంటింటి ప్రచారం.

**-బతుకమ్మ ఆటపాటలతో ఆడపడుచులు. -కాంగ్రెస్ అభ్యర్థి కొత్తగోల్ల మాధవి శ్రీనివాస్.**



**అందోల్ ఫిబ్రవరి 1 రిపబ్లిక్ న్యూస్**

అందోల్ 5వ వార్డులో జోరుగా కాంగ్రెస్ ప్రచారం భాగంగా ఆడపడుచులు బతుకమ్మ ఆటపాటలతో, నృత్యాలు, చేసుకుంటూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి నాకు భారీ మెజార్టీతో గెలిపిస్తే 5వ వార్డు అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని అవసర అభ్యర్థి కొత్తగొల్ల మాధవి శ్రీనివాస్ అన్నారు.

# అంబటికి అనంతలో నిరసన జ్వాల

**రగిలిపోయిన టిడిపి పార్టీ శ్రేణులు**

**చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలి**

**అంబటిని కఠినంగా శిక్షించాలి**

**శిక్షించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం**

**నగర అధ్యక్షులు సుధాకర్ యాదవ్ డిమాండ్**



**అనంతపురం క్రైమ్, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):** నిన్నటి రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు అనుచితల వ్యాఖ్యలు చేశారు. దీంతో ర కూటమి శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వెల్లువెత్తింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఈ నిరసన జ్వాలలు మిన్నంటాయి. అందులో భాగంగా అంబటి ఇంటిపై దాడి చేసి ఇల్లును ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. ఆగ్రహించిన పార్టీ శ్రేణులు అంబటి ఇంటిని తగలబెట్టింది విదితమే. కోపోద్రేకులైన టిడిపి అభిమానులు, నాయకులు కార్యకర్తల్లో ఉవ్వెత్తున ఆగ్రహ జ్వాలలు రేకెత్తాయి.

**ప్రజలు తప్పకుండా తగిన గుణపాఠం చెప్తారు**

ముఖ్యమంత్రి చంద్రబాబుపై దూషణలు చేసిన అంబటి రాంబాబు కు వ్యతిరేకంగా అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి రాంబాబు వీధి రౌడీ శవయాత్ర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక క్లాక్ టవర్ వద్ద ఆయన ఫోటో కు పూలమాలలు వేసి దిష్టిబొమ్మను మోస్తూ నిరసనలు తెలియజేస్తూ క్లాక్ టవర్ చుట్టూ తిరిగి .. అక్కడ నుంచి సప్తగిరి కూడలి వరకు శవయాత్ర చేశారు . అనంతరం ఆయన దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. అంబటి రాంబాబును వెంటనే అరెస్టు చేయాలి. చంద్రబాబు నాయుడుకి వెంటనే క్షమాపణ చెప్పాలి, జోహార్ అంబటి రాంబాబు .. జోహార్ అంబటి రాంబాబు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నిన్నటి రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అంబటి రాంబాబు నిరసన చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఆయన్ను అరెస్టు చేయడం జరిగిందని,అయితే అరెస్టు కాకుండా అతన్ని కఠినంగా శిక్షించాలని, అలాంటి ఆంబోతు రాంబాబుని ప్రజల మధ్య లేకుండా చేయాలని నగర అధ్యక్షులు సుధాకర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఇలాంటి మాటలు ఏ ఒక్కరు కూడా మాట్లాడకూడదనే ఉద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఆయనకు ప్రజలు తప్పకుండా తగిన గుణపాఠం చెప్తారని, ప్రజా సంక్షేమంలో ఆయన తిరగకూడదని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష పార్టీ వైసీపీలో ముందునుంచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కొనసాగుతుందని ఇలాంటి వాళ్ళని ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లకు పరిమితం చేసినా ఇంకా బుద్ధి రాకుండా ప్రజలను మభ్యపెట్టేలా .... ప్రజల్లో ఉండాలని ఉద్దేశంతోనే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజల మధ్యలో వైసిపి వాళ్లు లేకుండా శిక్షించాలని, ప్రభుత్వాన్ని, పోలీసులను ఈ సందర్భంగా కోరారు. అంతేకాక ఏ ఒక్కరు కూడా అనుచిత వ్యాఖ్యలు చేయకూడదని డిమాండ్ చేశారు.



**వైసీపీ నాయకులను నామరూపాలు లేకుండా చేసేవాళ్లం**

మరో నేత మాట్లాడుతూ ఆంబోతు రాంబాబు మాటలు చాలా హేమమైనవని ఒక నాయకుడిని తిట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజలందరూ ఆలోచించాలని కల్తీని సప్లై చేశారు అనే దాన్ని డైవర్ట్ చేయాలనే ఉద్దేశంతోనే విధంగా చేశారన్నారు.

**అసలు కల్తీ నెయ్యి గురించి మీకు తెలుసా**

ఏదైనా గాని రసాయనాలతో తయారుచేసిన అందులో జిగురు రావాలి అంటే ఏదో ఒక జంతువు కొవ్వు కలిపితే తప్ప రాదని చెప్పారన్నారు. కచ్చితంగా అందులో కొవ్వు కలిపారు కాబట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ పై చాలా కోపంగా ఉందని... ఎందుకంటే మా కాళ్ళ చేతులు నోళ్ళ కట్టిపడేసారన్నారు. వాళ్ల గనుక ఫ్రీగా వదిలిపెట్టింటే వైసీపీ పార్టీ గానీ నాయకులు గానీ నామరూపాలు లేకుండా చేసేవాళ్లమని తెలిపారు. వైసీపీ వాళ్లు ఈ దేశంలో తిరిగే ప్రసక్తి లేకుండా పోయేదని తెలుసుకొని భద్రంగా మలుచుకోవాలని హెచ్చరించారు.




ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో ఆటవిక రాజ్యం

**పక్కా ప్లాన్‌తోనే అంబటి పై టీడీపీ మూకల దాడి**

**వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్ర మండిపాటు**

**అంబటిపై హత్యాయత్నాన్ని ఖండిస్తూ**

**యువజన విభాగం ఆధ్వర్యంలో అనంతలో నిరసన**

**డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన**



**అనంతపురం ప్రతినిధి, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆటవిక రాజ్యం కొనసాగుతోందని వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపడ్డారు. మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ గూండాల హత్యాయత్నాన్ని నిరసిస్తూ ఆదివారం వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**అంబటిపై దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర**

ఈ సందర్భంగా సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ తిరుమల లడ్డూ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా కూటమి నాయకులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ సిట్ పేర్కొన్న వాస్తవాలను వక్రీకరిస్తూ ఫ్లెక్సీలు వేశారని, ఇదే విషయాన్ని అంబటి రాంబాబు ప్రశ్నిస్తే ఆయన్ను హతమార్చాలని చూశారన్నారు. ముందుగానే కట్టెలు, రాడ్లను పెట్టుకుని దాడి చేశారని తెలిపారు. ఈ సమయంలో అక్కడ తనను దూషించిన వారిపై అంబటి రాంబాబు ఆగ్రహంతో కొన్ని వ్యాఖ్యలు చేశారని, ఆ తర్వాత క్షమాపణ కూడా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అంబటిపై దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అంబటి రాంబాబు బలమైన కాపు నేత అని, ప్రజల పక్షాన నిలుస్తూ నిత్యం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటారన్నారు. అలాంటి నాయకుడిని అంతం చేయడానికి అంతా ప్లాన్ ప్రకారమే దాడి జరిగిందని చెప్పారు. దాడులను అడ్డుకోవాల్సిన పోలీసులే టీడీపీ నాయకులకు రక్షణగా నిలిచారని తెలిపారు. వైఎస్ జగన్‌ను, వైఎస్ఆర్ కాంగ్రెస్





పార్టీని ప్రజల నుంచి దూరం చేయాలన్న ఆలోచనతోనే ఇదంతా జరుగుతోందన్నారు. ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగినా వెనకడుగు వేసేది లేదని, ప్రజలకు వాస్తవాలు ఏమిటో తెలియజేస్తామన్నారు. అంబటి రాంబాబుపై హత్యాయత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు, కార్పొరేటర్ రహంతుల్లా, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజేష్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, నగర అధ్యక్షుడు సతీష్, ముస్లిం మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాదర్, యువజన విభాగం నగర ఉపాధ్యక్షులు వినీత్, ఉదయ్, నగర ప్రధాన కార్యదర్శులు మైను, బ్రహ్మానందరెడ్డి, నగర కార్యదర్శులు హర్ష, నాగార్జున, మసూద్, వేణుగోపాల్, ప్రసన్న, నగేష్, యువజన విభాగం కమిటీ సభ్యులు రాంభూపాల్‌రెడ్డి, రెడ్డి షాహిద్, మణికంఠ, రోహిత్, నాయకులు హరి, కోడూరు రాము, ఆర్యవర్ధన్, జిల్లా కమిటీ సభ్యుడు సోహిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కువైట్ వైయస్సార్సీపి కన్వీనర్ గా మూడవ దఫా ముమ్మడి బాలిరెడ్డి ఎన్నిక.



**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 1 రిపబ్లిక్ న్యూస్.** కువైట్ వైసిపి కన్వీనర్ గా మూడవదఫా ముచ్చటగా ముమ్మడి బాలిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగ ప్రసాదు మరియు నాగిరెడ్డిలు పుష్పగుచుమిర్చి స్వీట్లు తినిపించి హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పార్టీ కన్వీనర్వగా పార్టీ విధేయుడుగా కువైట్లో ప్రవాస ఆంధ్రులకు ఎటువంటి సమస్యలు వచ్చినా ఆంధ్రులకు అండగా ఉంటూ కరోనా సమయంలో కరోనా బాధితులకు ఎనలేని సేవలు చేశారని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు అందుచేత ఏకగ్రీవంగా తెలుగు ప్రజలకు వైసీపీ కువైట్ కన్వీనర్ గా ఏకగ్రీవంగా పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ పదవి రావడం నాకు ఎంతో సంతోషంగా ఉందని వారికి బాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు, పార్టీ ఇచ్చిన ఈ గౌరవాన్ని బాధ్యతయుతంగా పార్టీ విధేయుడుగా కువైట్ ప్రవాస ఆంధ్రుల ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని కువైట్ వైసిపి కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి అన్నారు


# అవుకులో సీఎస్ఐ చర్చి కమిటీ హాల్ ప్రారంభం





**అవుకు ఫిబ్రవరి 01 రిపబ్లిక్ (న్యూస్)**అవుకు ఎస్సీ కాలనీలో కాటసాని నాగార్జున రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన సీఎస్ఐ చర్చి కమిటీ హాల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారిని ఆహ్వానించిన వైఎస్ఆర్సిపి అవుకు మండల ప్రధాన కార్యదర్శి పేరీ మహేష్ ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి హాల్‌ను ప్రారంభింన కాటసాని రామిరెడ్డి అనంతరం ఆయన సీఎస్ఐ చర్చి కమిటీ సభ్యులతో మాట్లాడి, ఈ హాల్ ద్వారా సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అవుకు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాయునంద్ గౌడ్, కునుకుంట్ల రామన్న, , సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండపై భక్తుల రద్దీ సాధారణం



**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 01 రిపబ్లిక్ న్యూస్**

శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ సాధారణంగా కనిపించింది రాష్ట్రం తో పాటు కర్ణాటక తమిళనాడు నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కొండ దినాన్ని పురస్కరించుకొని ఉదయాన్నే ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో విషెస్ అభిషేకము అలంకరణ నిర్వహించారు. మధ్యాహ్నం వరకు క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. ఆలయ ఈవో ఉపక కమిషన్ ఏకాంబరం అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.


# దివ్యాంగులను తీర్చిదిద్దేలా కుదిరిన ఒప్పందం



**అనంతపురం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు విజన్ "వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రేన్యూర్" ను అమలు చేయడమే లక్ష్యంగా, గుర్తింపు ఫౌండేషన్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంతపురం జిల్లా కలిసి దివ్యాంగులను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దడానికి ఆదివారం ఒప్పంద పత్రం కుదుర్చుకున్నారు. 'గుర్తింపు ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఏర్పడిన మొట్ట మొదటి ఇంకుబేటర్ డీఈ హబ్ ద్వారా ఇప్పటికే పలు శిక్షణ కార్యక్రమాల నిర్వహించి 500 మందికిపైగా దివ్యాంగులకు ఉపాధి, 75 మందికి పైగా వ్యాపార అవకాశాలు కల్పించామని గుర్తింపు ఫౌండేషన్ ఫౌండర్ కొప్పుల వసుంధర తెలిపారు. గుర్తింపు ఫౌండేషన్ డీఈ హబ్ తో కలిసి ఇన్క్లూసివ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ లో భాగంగా సమాజంలోని ప్రతి వర్గానికి, ముఖ్యంగా దివ్యాంగులు, అణగారిన వర్గాలు వ్యాపారం ప్రారంభించేందుకు సమాన అవకాశాలు, శిక్షణ, ఆర్థిక సహాయం, మార్కెట్ యాక్సెస్ ఇవ్వడానికి ఇగ్నైట్ 2.0ను మార్చి నెలలో ప్రార్మభించనున్నట్లు ఆమె వెల్లడించారు. 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రేన్యూర్" విజన్ ఆర్.టీ.ఐ.హెచ్ లోనే మొదట అమలు చేస్తున్నమని పేర్కొన్నారు. అందులో భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నామని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ డా.హాఫీజ్ భాషా తెలిపారు. స్థానిక ఎస్కేయూ అటల్ ఇంకుబెషన్ సెంటర్ సీఈఓ చంద్ర మౌళి కూడా గుర్తింపు ఫౌండేషన్ వారితో భాగస్వామ్యం అవుతున్నట్టు దివ్యాంగుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఉచిత వసతి, భోజన సదుపాయాలతో ఈ శిక్షణ రెండు వారాల పాటు స్థానిక జేఎన్టీయూ యూనివర్సిటీలో నిర్వహిస్తామని, ఆసక్తి గల దివ్యాంగులు సెల్: 7729932987, 91003 32660 నంబర్లలో సంప్రదించాలని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఎగ్జిక్యూటివ్ ప్రతినిధి సమీరా తెలిపారు.

# ఆంబోతు అంబటిని కఠినంగా శిక్షించాలి

## అంబటిని ఉరితీసినా తప్పులేదు -మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి




**అనంతపురం క్రైమ్, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):** మహిళలను కించపరిచేలా మాట్లాడే విష సంస్కృతి వై(చీ)సీపీ పార్టీలో ఇంకా కొనసాగుతోందని, అందుకు ఆ పార్టీ నేత అంబటి రాంబాబు వ్యాఖ్యలు నిదర్శమని అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నగరంలోని తన నివాసంలో ఆమె పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి పై అంబటి రాంబాబు వాక్యాలు జుగుప్సాకరంగా ఉన్నాయన్నారు. ముగ్గురు ఆడపిల్లలు ఉన్న అంబటి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఈ వ్యాఖ్యలు తన ఇంటి సభ్యులు కూడా అంబటిని చీకొట్టేలా ఉన్నాయన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేయకుండా నోటిపారుదల మంత్రిగా పనిచేశారన్నారు. వైయస్ జగన్ భార్య భారతి పై టిడిపి కార్యకర్తలు పోస్టు పెడితే తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్రంగా ఖండించారన్నారు. అంబటి గుంటూరు ప్రాంతంలో ఉన్నాడు కాబట్టి పోలీసుల జాగ్రత్తగా తీసుకెళ్లారని, అదే రాయలసీమ ప్రాంతంలో అయ్యుంటే ఇప్పటికే అంబటి అంత్యక్రియలు జరిగేవన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఇలాంటి నీచ సంస్కృతులు మానుకోవాలని బల్లా పల్లవి హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి అంబటి భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంబోతుల ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్న అంబటిని కఠినంగా శిక్షించాలని బల్లా పల్లవి డిమాండ్ చేశారు.

# అమ్మకు మించిన దైవం లేదు

**ఘనంగా జయలక్ష్మి మాత ఆరాధనోత్సవం**

**వందలాదిగా తరలివచ్చిన భక్త జనం**

**శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ**



**అనంతపురం ఆధ్యాత్మికం, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):** తల్లికి మించిన దైవం లేదని అమ్మను పూజిస్తే దైవానుగ్రహం లభిస్తుందని నిత్యం మనం జన్మనిచ్చిన తల్లిని తల్లితండ్రులను పూజిస్తూ ప్రేమిస్తూ ఉండాలని మైసూరు దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. రాప్తాడు మండలం జయలక్ష్మిపురం (బొమ్మేపర్తి )గ్రామం నందు స్వామీజీ మాతృమూర్తి జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవాలు ఘనంగా ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం స్వామీజీ జయలక్ష్మి మాత దత్తాత్రేయుడు శివునికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఆధ్యాత్మిక చింతన పెంపొందించడమే లక్ష్యం**

ఈ సందర్భంగా గణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ ఈరోజు జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయుష్షు ఆరోగ్యం లభిస్తుందన్నారు. అందరికీ మంచి జరగాలని అమ్మను ప్రార్థించానని, అమ్మ శివ భక్తురాలని జయలక్ష్మి మాత అనుగ్రహం తోనే తనకు అన్నీ శక్తులు లభించాయన్నారు. ఆదివారం దత్త పీఠం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆధ్యాత్మిక చింతన పెంపొందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకోవాలని,దైవ అనుగ్రహం పొందాలంటే నిత్యం సేవ చేస్తూ ఉండాలని, ఏదో విధంగా దైవ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. దత్తపీఠం జయలక్ష్మి పురంలో ఉచిత కంటి శిక్షణ శిబిరాలు నిర్వహించామన్నారు. అందులో భాగంగా దత్త క్రియాయోగ తరగతులు నిర్వహించామని అందరికీ మంచి జరగాలని స్వామీజీ అన్నారు.

**షిరిడి సాయిబాబా పాత్రధారి మచ్చ రామలింగారెడ్డి**

సచ్చిదానంద స్వామీజీ ఆధ్వర్యంలో తెప్పోత్సవం రథోత్సవం జయలక్ష్మి మాతాకు నిర్వహించారు. ఈ ఏడాది నుంచి ప్రతి ఏడాది ఈ కార్యక్రమాలు జయలక్ష్మి పురంలో తెప్పోత్సవం రథోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తామని సచ్చిదానంద స్వామీజీ ప్రకటించారు. ఇక్కడ ఇప్పటికే వేద పాఠశాల ఇక్కడ నిర్వహిస్తున్నామని ఇంకా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని భక్తులందరూ సద్వినియోగం చేసుకొని భాగస్వాములు కావాలన్నారు. జయలక్ష్మి మాత పూజలు అనంతరం స్వామీజీ భక్తులందరికీ దర్శనమిచ్చి ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు కుటుంబ సమేతంగా ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమా షిరిడి సాయిబాబా పాత్రధారి మచ్చ రామలింగారెడ్డి స్వామీజీని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మైసూర్ దత్తపీఠం ప్రతినిధులు శ్రీనాథ్ దత్త మందిరంప్రతినిధులు నారాయణ శర్మ తిరుపాల్ రెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతపురం నగరంలోని అనంత వేదికను ప్రారంభించిన అనంతరం జయలక్ష్మి పురం కి చేరుకున్న స్వామీజీ భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజుతో గణపతి సచ్చిదానంద స్వామీజీ కార్యక్రమాలు అనంతపురం జిల్లాలో ముగిశాయి. నేడు గణపతి సచ్చిదానంద స్వామీజీ బయలుదేరి మైసూర్ కి వెళ్తారు

# హైదరాబాద్ అనుసంధానంగా.. హైస్పీడ్ రైల్ కారిడార్లు..

## హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, పుణెలకు హైస్పీడ్ రైళ్లు.. 300- 320 కి.మీ. వేగం



**న్యూఢిల్లీ, హైదరాబాద్, ఫిబ్రవరి 01,(రిపబ్లిక్ న్యూస్):** రవాణారంగాన్ని ఉరకలెత్తించే లక్ష్యంతో దేశంలోని ప్రధాన నగరాలను అనుసంధానిస్తూ కేంద్ర ప్రభుత్వం ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించింది. వీటిలో మూడు కారిడార్లు హైదరాబాద్‌తోనే అనుసంధానం కావడం.. దేశ చిత్రపటంలో హైదరాబాద్‌కు ఉన్న ప్రాధాన్యాన్ని స్పష్టం చేసింది! పుణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, ముంబై-పుణె, చెన్నై-బెంగళూరు, ఢిల్లీ-వారాణసీ, వారాణసీ-సిలిగురి నడుమ చేపట్టే ఈ రైల్వే కారిడార్లు రైల్వే అనుసంధానాన్ని మరింతగా పెంచనున్నాయి. ఈ కారిడార్లను ఆర్థిక మంత్రి అభివృద్ధి అనుసంధాన కేంద్రాలుగా ప్రకటించారు. వీటివల్ల ఆయా ప్రాంతాల అభివృద్ధి మరింత వేగవంతం కావటంతోపాటు నూతన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తాయని అంచనాలున్నాయి. గంటకు 300-320 కి.మీ. వేగంతో నడిచే బుల్లెట్ ట్రెయిన్స్‌తో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గిపోతుంది. వ్యాపార తదితర అవసరాల కోసం హైదరాబాద్ నుంచి బెంగళూరుగానీ చెన్నైగానీ ప్రయాణించే వారు ఒకే రోజులో వెళ్లి పని చూసుకొని తిరిగి రావచ్చు. రైళ్లలో అధిక ప్రయాణ సమయం దృష్ట్యా.. విమానాలను ఎంచుకుంటున్నవారు ఇక మీదట హైస్పీడ్ రైళ్లలో ప్రయాణించటానికి ముందుకొచ్చే అవకాశాలున్నాయి. దీనివల్ల ప్రయాణికులకు డబ్బు ఆదా కావటమేగాక విమానాశ్రయాల మీద ఒత్తిడి తగ్గుతుంది. విమానాల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలతో పోల్చితే రైళ్ల నుంచి వెలువడే ఉద్గారాలూ 80 తక్కువ. ఆ విధంగా పర్యావరణానికి మేలు జరుగుతుంది. హైస్పీడ్ రైళ్లతో కంపెనీలు రెండో దశ (టైర్-2) నగరాలకు తమ ఆఫీసులను తరలించుకోవటానికి అవకాశం లభిస్తుంది. ఉద్యోగులు శివార్లు, చిన్న పట్టణాలు, గ్రామాల్లో ఉంటూ మహా నగరాలకు వెళ్లి విధులు ముగించుకొని రావచ్చు. తద్వారా, మెగాసిటీలపై ఒత్తిడి తగ్గుతుంది. కాగా, ప్రతిపాదిత హైస్పీడ్ రైల్ కారిడార్లతో మధ్య, దక్షిణ భారతాన్ని అనుసంధానించే కేంద్రంగా హైదరాబాద్ మారనుంది. అంతేకాదు.. దేశ మౌలిక సదుపాయాల రంగంలో అత్యంత కీలక రాష్ట్రంగా తెలంగాణ అవతరిస్తుందని, తద్వారా దేశ రాజకీయాల్లో కూడా రాష్ట్రానికి ప్రాధాన్యం పెరుగుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, టూరిజం, లాజిస్టిక్స్, ఫార్మా, ఐటీ, నిర్మాణ, నిర్వహణ, సేవల రంగాల్లో 10-15 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. కాగా, హైస్పీడ్ రైల్ కారిడార్ నిర్మాణానికి పదేళ్ల సమయం పట్టవచ్చని సమాచారం. అలాగే.. జిల్లాకొక బాలిక హాస్టల్‌ను ఏర్పాటు చేస్తామని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాలకూ 33 బాలికల హాస్టళ్లు రానున్నాయి. కేంద్ర బడ్జెట్ ద్వారా రాష్ట్రానికి కొన్ని ప్రయోజనాలు దక్కినప్పటికీ.. రాష్ట్రం చేపట్టిన పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు కేంద్రం నిధులు విదల్చలేదని, కొన్నింటికి సంబంధించి తాము చేసిన విజ్ఞప్తులనూ పట్టించుకోలేదని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు విమర్శిస్తున్నట్టు సమాచారం. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో, రీజనల్ రింగు రోడ్డు, హైదరాబాద్ నుంచి అమరావతి వరకూ చేపట్టే గ్రీన్ ఫీల్డ్ హైవే, రీజినల్ రింగు రోడ్డు-ఔటర్ రింగు రోడ్డు మధ్య చేపట్టే రేడియల్ రోడ్లు, హైదరాబాద్, వరంగల్ నగరాల మురికి నీటి వ్యవస్థలు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీల గురించి కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో మచ్చుకైనా ప్రస్తావించకపోవడంపైన.. జీఎస్‌డీపీలో 4 శాతం మేర మార్కెట్ రుణాలు తీసుకునేలా ఎఫ్ఆర్‌బీఎం చట్టంలో వెసులుబాటు కల్పించాలని కోరినప్పటికీ ఆ వెసులుబాటు కల్పించకపోవడంపైన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. అదే సమయంలో.. 4.3 శాతంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ద్రవ్యలోటును పూడ్చుకోవడానికి మాత్రం అప్పులబాట పడతామని బడ్జెట్‌లో కేంద్రం పేర్కొనడంపై తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చుతున్నట్టు తెలిసింది.

# కేంద్ర బడ్జెట్లో యువతకు అపార అవకాశాలు

## నూతన బడ్జెట్ తో లక్షలలో ఉద్యోగాల కల్పన

## ప్రతి జిల్లాకు బాలికల హాస్టల్ హర్షనీయం-జనసేన నాయకుడు మారాసు గురు బాబు




**నంద్యాల ఫిబ్రవరి 1 (రిపబ్లిక్ న్యూస్) :**
ఎన్డీఏ ప్రభుత్వం లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన నూతన కేంద్ర బడ్జెట్లో భారతీయ ఎకానమీ రంగానికి, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఊరటన్నిస్తుందని నంద్యాల జిల్లా జనసేన నాయకులు మారాజు గురు బాబు పేర్కొన్నారు.నూతన కేంద్ర బడ్జెట్లో యువతకు నైపుణ్య నేర్పించడానికి అనేక స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, ఏఐ శిక్షణా కేంద్రాలు ఏర్పాటుకు నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. యువతకు నైపుణ్యాన్ని పెంచే ఇటువంటి శిక్షణ కేంద్రాల వలన ప్రపంచ మార్కెట్లో యువత అపార అవకాశాలు అందిపుచ్చుకోవచ్చును అన్నారు యానిమేషన్ ,గేమింగ్, ఏఐ వంటి రంగాలలో ఎన్నో లక్షల ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందన్నారు.బాలికల కోసం ప్రతి జిల్లాలో ప్రత్యేక సంక్షేమ హాస్టలను ఏర్పాటు చేయడం ఎన్డీఏ ప్రభుత్వంలో మహిళ సాధికారతకు ఇచ్చే ప్రాముఖ్యత తెలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు.నూతనంగా టాక్స్ చెల్లించే వారికి ,మధ్యతరగతి ప్రజలకు ఎన్నో టాక్స్ రాయితీలు ఇవ్వడం ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వంగా మళ్ళీ గుర్తింపు తెచ్చుకున్నదని కొనియాడారు.

# కొత్తూరు సుబ్బరాయునికి 60 వేల వస్తువులు విరాళం..!

## -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**పాణ్యం ఫిబ్రవరి 1 (రిపబ్లిక్ న్యూస్) :**ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసి యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానమునకు 60 వేలు గల వస్తువులు భక్తులు ఆదివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. కోవెలకుంట్ల పట్టణము కు చెందిన వాసగిరి నిఖిలేశ్వర్ సతీమణి వాసగిరి లక్ష్మీ చందన లు దేవస్థానమునకు శానిటేషన్ నిమిత్తం హై ప్రెజర్ వాష్ మిషన్ మరియు 40 వార్ట్స్ ఆమ్ప్లిఫైర్ ( మైక్ సెట్ ) 60 వేలు విలువగల వస్తువులు సమర్పించారని వారికి ఆలయ మర్యాదలతో పూజలు నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 46 ఏళ్ల తర్వాత ఒక్క వేదికపై బాల్యస్నేహితులు

## 1979-80 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణ








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 1)**
పాఠశాల గడపలో మొదలైన స్నేహం కాలాన్ని దాటి జీవితాంతం నిలిచిన అనుబంధానికి ప్రతీకగా, 197980 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం భావోద్వేగభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది.
ఆదివారం కర్నూలు నగరంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో అప్పటి విద్యార్థి, నేటి అనంతపురం డిప్యూటీ కలెక్టర్ రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. కోడుమూరు మండలం లద్దగిరి గ్రామంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 46 సంవత్సరాల విరామం తర్వాత మళ్లీ ఒకే వేదికపై కలుసుకుని ఆనాటి బాల్య జ్ఞాపకాలను తలచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.
ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు, ఆటపాటలు, ఉపాధ్యాయుల అనుభవాలు, విద్యార్థి జీవితంలోని మధుర క్షణాలను ఒక్కొక్కటిగా గుర్తు చేసుకున్నారు. హోదాలు, బాధ్యతలను పక్కనపెట్టి మళ్లీ విద్యార్థులుగా మారిన క్షణాలు సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నవ్వులు, కన్నీళ్లు, ఆనందం కలగలసి ఈ సమ్మేళనాన్ని మరపురాని జ్ఞాపకంగా మలిచాయి.
అలాగే ఇక లేని 15 మంది పూర్వ విద్యార్థులను స్మరిస్తూ వారి ఆత్మ శాంతి కోసం మౌనం పాటించి ఘన నివాళు లు అర్పించారు. వివిధ శాఖల్లో సేవలందించి విశ్రాంతి పొందిన పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆత్మీయ కలయికలు కొనసాగించాలని సమావేశంలో నిర్ణయించారు.

**సమ్మేళనంలో సాహిత్య సౌరభం**
ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా, అప్పటి విద్యార్థి మరియు సాహిత్యాభిమాని ఉమ్మరాజు చిన్న ఓబులేశు గౌడు రచించిన "శ్రీ షిరిడి సాయి స్తోత్ర శతకము" గ్రంథాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అమకతాడు గ్రామం, కృష్ణగిరి మండలానికి చెందిన ఆయన ఏపీఎస్ఆర్టీసీలో అకౌంటెంట్గా సేవలందించి విశ్రాంతి పొందారు. "ఉదయశ్రీ" అనే కలం పేరుతో 200కు పైగా కవితలు రచించిన ఆయన, భక్తి, దేశభక్తి, సామాజిక విలువలతో కూడిన రచనల ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందారు.
ఈ సందర్భంగా ఆవిష్కరించిన "శ్రీ షిరిడి సాయి స్తోత్ర శతకము" గ్రంథం భక్తి భావంతో పాటు సాహిత్య పరిమళాన్ని వెదజల్లుతూ పాఠకులకు ఆధ్యాత్మిక శాంతిని అందిస్తుందని సభికులు అభిప్రాయపడ్డారు. స్నేహం, జ్ఞాపకాలు, సాహిత్యం కలగలిసిన ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి మరింత గౌరవాన్ని తీసుకొచ్చిందని పలువురు పేర్కొన్నారు.


# ఎం.ఆర్.పి.ఎస్.ఎస్ నాయకుడు రమేష్ హత్యను ఖండించిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

## హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులను కూటమి ప్రభుత్వం ప్రోత్సహించదు నిందితులపై కఠిన చర్యలు తప్పవు



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 1)**
తుగ్గలి మండలం బొందిమడుగు గ్రామంలో జరిగిన ఎం.ఆర్.పి.ఎస్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ హత్య ఘటనను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొంటూ, హత్యకు పాల్పడిన నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పోలీస్ అధికారులను కోరారు.పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నిమిత్తం ఢిల్లీలో ఉన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు, హత్య ఘటనపై స్థానిక పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి విచారణ పురోగతిని తెలుసుకున్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, కేసును వేగంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎలాంటి హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులను ప్రోత్సహించదని స్పష్టం చేశారు. హత్యకు పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే మృతుడు రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాను పూర్తి స్థాయిలో సహకరిస్తానని ఎంపీ బస్తిపాటి నాగరాజు స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రిపై అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు, సిగ్గుచేటు వైసీపీ అహంకారానికి నిదర్శనం



**బద్వేల్ ప్రతినిధి, ఫిబ్రవరి 1, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బద్వేల్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని బద్వేల్ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న మరియు వారి సతీమణి కడప జిల్లా తెలుగుదేశం పార్లమెంట్ సెక్రెటరీ తీవ్రంగా ఖండించారు, ప్రజాస్వామ్యంలో పదవుల గౌరవం, వ్యక్తుల మర్యాద కాపాడటం ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత వారుపేర్కొన్నారు.ప్రజల విశ్వాసంతో రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయంగా సరైన పద్ధతి కాదని అన్నారు. రాజకీయ విమర్శలు వేరే, వ్యక్తిగత దూషణలు వేరే అని స్పష్టం చేశారు.వైసీపీ నాయకులు తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకొనేందుకు ఇటువంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని వారుఆరోపించారు. ప్రజలు ఇప్పటికే వారి తీరును గమనించారని, సమయానుకూలంగా తీర్పు కూడా ఇస్తారని గుర్తుచేశారు.ముఖ్యమంత్రి గౌరవాన్ని దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలకు అంబటి రాంబాబు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

# శ్రీ బొలికొండి రంగనాథ స్వామి రథోత్సవం.





**గుత్తి ఫిబ్రవరి 01 (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి మండల పరిధిలోని తొండపాడు గ్రామం లో వెలిసిన శ్రీ బొలికొండి రంగనాథ స్వామి రథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా అశేష జనవాహిని సాయంత్రం వైభవంగా జరిగింది.ఈ రథోత్సవ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ముందుగా వారికి ఆలయ కమిటీ వారు,అర్చకులు మంగళ వాయిద్యాలు నడుమ ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ రథోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు అయినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం తెల్లవారుజామున మూడు గంటలకు స్వామివారి కళ్యాణం మరియు సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారి రథోత్సవం కార్యక్రమం



కన్నుల విందుగా జరిగిందని,గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు,. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శోభారాణి ,ఆలయ ధర్మకర్త మాకం శ్రీకాంత్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ శీన మండల అధ్యక్షుడు లక్ష్మి రంగయ్య చిన్ రెడ్డి రంగస్వామి రెడ్డి మద్దిలేటి శ్రీపురం సర్పంచ్ రామలింగమయ్య నాయకులు,భక్తులు,భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదం లో గాయపడిన టిడిపి సీనియర్ నాయకుడు పరామర్శించిన రాష్ట్ర సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్



**గుత్తి ఫిబ్రవరి 01 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణానికి చెందిన ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు క్రిష్ణ గోపాల్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకన్న,20 వ వార్డు బూత్ కన్వీనర్ రవి, జంగాలసుంకన్న , శేఖర్ తదితరులు పాల్గొన్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com